కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ ఆదివారం 6 సెప్టెంబర్ 2024
సంపుటి: 14, సంచిక: 185, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## సచివాలయంలో బతుకమ్మ వేడుకలు



2

## వలస కార్మికులపై నిర్లక్ష్యం

సుప్రీం ఆగ్రహం



2

## ముగిసిన హర్యానా అసెంబ్లీ ఎన్నికలు

61 శాతం పోలింగ్ నమోదు
90 స్థానాల్లో 1,031 మంది పోటీ



2

## మహారాష్ట్ర పర్యటనలో ప్రధాని మోడీ



మాతా జగదాంబ ఆలయంలో ప్రత్యేక పూజలు

2

## హర్యానాలో కాంగ్రెస్‌కే పట్టం

పీపుల్స్ పల్స్ ఎగ్జిట్ పోల్ సర్వే వెల్లడి

న్యూఢిల్లీ అక్టోబర్ 5 (నిఘా న్యూస్): హర్యానాలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేసే అవకాశం ఉందని ఎగ్జిట్ పోల్ సర్వేలు ప్రకటించాయి. పీపుల్స్ పల్స్ ..మిగతా 2లో



# మూసీ బాధితులకు... న్యాయం ఎలా చేద్దాం!

## ప్రజలకు ఏం చేద్దామో చర్చిద్దామని ఈటల, కేటీఆర్‌కు రేవంత్ ఆహ్వానం

నగరాన్ని నీటి ప్రమాదం నుంచి కాపాడటం కోసమే ప్రభుత్వ ఆలోచన
మూసి బాధితులను ఆదుకునేందుకు పదివేల కోట్లు కూడా కావు
మూసి బాధితులను అనాధలను చేయబోము
రాజకీయ పబ్బం గడుపుకునే వారిని నమ్మొద్దు
రెండు లక్షలపైన ఉన్న రుణాలు చెల్లిస్తే 2 లక్షలు చెల్లిస్తాం
కాకా జయంతి సభలో సీఎం రేవంత్ రెడ్డి

రైతు రుణమాఫీ కానీ వారు కలెక్టరేట్‌లో దరఖాస్తు చేయండి





బాధితులకు ఇళ్లు ఇద్దామా, డబ్బులు ఇద్దామా ప్రభుత్వ స్థలాలు ఇద్దామా చెప్పండి

హైదరాబాద్ అక్టోబర్ 5 (నిఘా న్యూస్): మూసి నిర్వాసితులను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని, వారికి అన్ని విధాలుగా అండగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. నిర్వాసితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం వారందరినీ ఆదుకుంటుందన్నారు. ఎవరినీ అనాధలను చేయబోమన్నారు. ప్రత్యామ్నాయం చూపిస్తామని హామీ ఇచ్చారు. అంతేకాదు ఎవరైనా వచ్చి రెచ్చగొడితే వారి మాటలను నమ్మొదని, వారి ఫామ్ హౌజ్‌లను కాపాడుకోవడానికే డ్రామాలాడుతున్నారని సీఎం విమర్శించారు. అలాగే రైతు రుణామఫీ కాని వారు కలెక్టరేట్ లో ఓ దరఖాస్తు చేయాలన్నారు. రెండు లక్షలపైగా ఉన్న రుణాల్లో పై మొత్తం చెల్లిస్తే ప్రభుత్వం 2 లక్షలు చెల్లిస్తుందని అన్నారు. ఇంత కచ్చితంగా చెబుతున్నా బిఆర్ఎస్, బిజెపిలు రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకుంటున్నాయని అన్నారు. రైతులు వారిని నమ్ముకుంటే నట్టేట ముంచుతారని గుర్తుంచుకోవాలన్నారు. శనివారం కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి(కాకా) జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మూసీ నిర్వాసితులకు భరోసా ఇచ్చే ప్రయత్నం చేశారు. మూసీ నిర్వాసితులు అధైర్యపడొద్దని ప్రత్యామ్నాయం చూపిస్తామన్నారు. మూసీ బాధితులకు అండగా ఉన్నట్లు మాట్లాడే వారంతా పేదలకు ఏం చేద్దామో వారిని ఎలా ఆదుకుందామో చెప్పాలని ..మిగతా 2లో

సబర్మతి రివర్ ఫ్రంట్ కోసం 64 వేల కుటుంబాలను తరలించి, 16వేల కుటుంబాలకే పరిహారం ఇచ్చిన మోడీ



## హైడ్రా ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం

హైదరాబాద్ అక్టోబర్ 5 (నిఘా న్యూస్): హైదరాబాద్ విపత్తు స్పందన, ఆస్తుల పర్యవేక్షణ, పరిరక్షణ ఏజెన్సీ(హైడ్రా)కు విస్తృత అధికారాలు కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌కు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు. ఈ మేరకు శనివారం రాజ్‌భవన్ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో ఇకపై హైడ్రా చేపట్టబోయే అన్ని కార్యకలాపాలకు చట్టబద్ధత లభించింది. ఈ చట్టాన్ని రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టి ఆమోదించనున్నట్లు తెలుస్తోంది. జీహెచ్ఎంసీ చట్టంలో కొత్తగా 374(బీ) సెక్షన్‌ను చేర్చుతూ ఆర్డినెన్స్ జారీ అయింది. జలాశయాలు, రోడ్లు, పార్కులు, ఇతర ఆస్తులు కాపాడే బాధ్యత అప్పగించారు. అధికారి లేదా ఏజెన్సీకి అప్పగించే అధికారం ప్రభుత్వానికి కల్పిస్తూ ఆర్డినెన్స్ జారీ అయింది.

## 20 వేల కోట్ల కిసాన్ సమ్మాన్ నిధుల విడుదల

9.4 కోట్ల రైతుల ఖాతాల్లో జమ.. మహారాష్ట్రలో ప్రారంభించిన ప్రధాని మోడీ

ముంబై, అక్టోబర్ 5 (నిఘా న్యూస్): ప్రధాని నరేంద్ర మోదీ కిసాన్ సమ్మాన్ నిధి విడుదల చేశారు. మహారాష్ట్ర పర్యటనలో భాగంగా వాశింలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని నిధుల విడుదలను ప్రారంభించారు. 18వ విడుతలో 9.4కోట్ల మంది రైతుల ..మిగతా 2లో




## వైభవంగా తిరుమల బ్రహ్మోత్సవాలు



హంసవాహనంపై వీణాపాణిగా శ్రీవారి దర్శనం

తిరుమల అక్టోబర్ 5 (నిఘా న్యూస్): శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాలు కన్నుల పండువగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో రెండోరోజు శనివారం రాత్రి శ్రీ మలయప్పస్వామివారు వీణాపాణి హంస వాహనంపై సరస్వతీమూర్తి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. బ్రహ్మ వాహనమైన హంస పరమహంసకు ప్రతీక. హంసకు ఒక ప్రత్యేకత ఉంది. అది పాలను, నీళ్లను వేరుచేయగలదు. అంటే మంచిని, చెడును గ్రహించగలిగిన అపురూపమైన శక్తిగలదని అర్థం. అందుకే ఉపనిషత్తులు హంసను పరమేశ్వరునిగా అభివర్ణిస్తున్నాయి. శ్రీవారు హంస వాహనాన్ని అధిరోహించి దర్శనమివ్వడం ద్వారా అహంభావాన్ని తొలగించి దాసోహభావాన్ని(శరణాగతి) కలిగిస్తాడని భక్తుల విశ్వాసం. మాడ వీధుల్లో అంగరంగ వైభవంగా జరిగిన వాహనసేవలో వివిధ కళాబృందాల ప్రదర్శనలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని వాహనసేవలో ..మిగతా 2లో





## మూసీ నిర్వాసితుల కోసం ప్రత్యేక కమిటీ

సెర్ఫ్ సీఈవో ఛైర్మన్‌గా 14 మంది సభ్యులతో కమిటీ

హైదరాబాద్ అక్టోబర్ 5 (నిఘా న్యూస్): మూసీ నిర్వాసితుల విషయంలో తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. నిర్వాసితుల జీవనోపాధి కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. సెర్ఫ్ సీఈవో ఛైర్మన్‌గా 14మంది సభ్యులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు ..మిగతా 2లో

## టీటీడీలో ప్రక్షాళన ప్రారంభం

భక్తుల మనోభీష్టం మేరకు అత్యుత్తమ సేవలు: సీఎం నారా చంద్రబాబు నాయుడు

13.40 కోట్లతో నిర్మించిన వకుళమాత వంటశాలను ప్రారంభం

తిరుమల అక్టోబర్ 5 (నిఘా న్యూస్): శ్రీవారి ప్రసాదం నాణ్యత విషయంలో రాజీపడబోమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గతంలో ప్రసాదం బాగోలేదని చాలాసార్లు భక్తులు ఆందోళన చేస్తే నాటి పాలకులు పట్టించుకోలేదన్నారు. ప్రస్తుతం పూర్తి ప్రక్షాళన చేపట్టామని. భక్తుల అభిప్రాయాన్ని తీసుకుంటామన్నారు. తిరుమలలో రూ. 13.40 కోట్లతో నిర్మించిన వకుళామాత వంటశాలను శనివారం సీఎం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వకుళా మాత కేంద్రీయ వంటశాలను ప్రారంభించడం ఆనందంగా ఉంది. 1.25 లక్షల మందికి అన్నప్రసాదాన్ని ఈ వంటశాల ద్వారా అందించవచ్చు. 18 వేల మందికి అరగంటలో ఒక రకం వంటకాన్ని ఈ కిచెన్ ద్వారా అందించవచ్చు. వెంగమాంబ, అక్షయ, వకుళమాత వంటశాలలతో 3 లక్షల మందికి అన్నప్రసాదం అందించవచ్చు. శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన సేవలందించేలా ఆధునిక కిచెన్ లు ఏర్పాటు చేశాం. శ్రీవారి ప్రసాదాల నాణ్యతలో రాజీపడం. ముడిసరుకుల నుండి ప్రసాదం బయటకు వచ్చేవరకు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం. వెంకటేశ్వరస్వామి లడ్డు ప్రపంచంలో ఎవరూ ఎక్కడా తయారు చేయలేకపోయారు. దీనికి పేటెంట్ కూడా ఉంది. పవిత్రమైన శ్రీవారి లడ్డు, జిలేబీ,మైసూర్ పాక్,వడకు ప్రత్యేకత ఉంది. అని అన్నారు.



టీటీడీలో ప్రక్షాళన ప్రారంభించాం

రాబోయే రోజుల్లో భక్తుల నుండి అభిప్రాయం తీసుకుంటాం. గ్రీనరీ ప్రస్తుతం 72 శాతం ఉంది. దీన్ని 90 శాతానికి తీసుకెళ్లే అవకాశం ఉంది. బయో డైవర్సిటీకి చర్యలు తీసుకోవడంతో పాటు ప్రశాంత వాతావరణాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకుంటాం. భక్తులకు దివ్య క్షేత్రంగా తిరుమల ..మిగతా 2లో

## మనిషి అన్నాక దేవుడంటే భయం భక్తి ఉండాలి

సుప్రీం తీర్పు తరవాత కూడా రాజకీయాలా?

చంద్రబాబు తీరుపై మండిపడ్డ జగన్

అమరావతి అక్టోబర్ 5 (నిఘా న్యూస్): సీఎం చంద్రబాబు వ్యవహార శైలిపై వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. సుప్రీంకోర్టు చెప్పిన తర్వాత కూడా చంద్రబాబులో ఏ మార్పు రాలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుపతి లడ్డూ ప్రసాదంపై రాజకీయాలు చేస్తున్నారంటూ ఎక్స్ వేదికగా ఆయన స్పందించారు. సుప్రీంకోర్టు మొట్టికాయలు వేస్తూ తీర్పు ఇచ్చిన కూడా ఆ తీర్పును వక్రీకరిస్తారా అని ప్రశ్నించారు. తప్పులను సుప్రీంకోర్టు ఎత్తి చూపుతూ మిమ్మల్ని నిలదీస్తే మాకు అక్షింతలు వేసిందని అసత్య ప్రచారం చేస్తున్నారని ఆయన సీరియస్ అయ్యారు. ఇక, శుక్రవారం 'ట్విట్టర్'లో టీడీపీ పార్టీ అధికారిక ఖాతాలో చేసిన పోస్ట్ లో తిరుపతి లడ్డూలో జంవుతుల కొవ్వు కలిసిందని చెప్పారని మాజీ సీఎం జగన్ తెలిపారు. తప్పు జరిగిందని తెలిసినా, దేవుడి పట్ల ఇంత ..మిగతా 2లో



# మూసీ బాధితులకు న్యాయం ఎలా చేద్దాం!


మొదటి పేజీ తరువాయి...

కోరారు. ఇళ్లు ఇద్దామా డబ్బులు ఇద్దామా ప్రభుత్వ స్థలాలు ఇద్దామా అని విపక్ష నేతలను సీఎం ప్రశ్నించారు. హైదరాబాద్ నగరాన్ని నీటి ప్రమాదం నుంచి కాపాడాలని ప్రజల మంచి కోసమే ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. మూసీ దగ్గర ఉన్న వాళ్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కాళేశ్వరంలో ఒక్క కుటుంబమే లక్ష కోట్లు మింగిందంటూ కేసీఆర్ కుటుంబం టార్గెట్‌గా తీవ్ర ఆరోపణలు చేశారు. మూసి బాధితులు అందరిని ఆదుకోవడానికి పట్టుమని రూ. పదివేల కోట్లు కూడా కావన్నారు. పేదల కోసం పదివేల కోట్లు ఖర్చు పెట్టడానికి ప్రభుత్వం వెనుకాడబోదన్నారు. ఈటెల రాజేందర్, కేటీఆర్, హరీష్ రావు సచివాలయానికి రావాలని.. ప్రజలకు ఏం చేద్దామో చర్చిద్దామని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు. మూసీ విషంతో బతుకుతున్న నల్లగొండను ఎలా ఆదుకోవాలో చర్చిద్దామన్నారు. ఇలాగే వదిలేసి మూసీని మూసేద్దామా అని ప్రశ్నించారు. ప్రధాని మోదీ సబర్మతి రివర్ ఫ్రంట్ కోసం 64 వేల కుటుంబాలను తరలించారని కేవలం 16వేల కుటుంబాలకే పరిహారం ఇచ్చారని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాంటిదే హైదరాబాద్‌లో మూసీ రివర్ ఫ్రంట్ చేస్తే ఈటెల రాజేందర్‌కు వచ్చిన ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ అకౌంట్‌లో రూ. 1,500 కోట్లు ఉన్నాయని.. అందులోంచి మూసీ బాధితులకు రూ. 500 కోట్లు ఇవ్వాలని సీఎం రేవంత్ డిమాండ్ చేశారు. ఈ డబ్బులను మూసీ నిర్వాసితులకు పంచిపెడదా మన్నారు. గజ్వేల్‌లో కేసీఆర్‌కు వెయ్యి ఎకరాలు ఉందని అందులోకి 500 ఎకరాలు దానం చేస్తే పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తానని సీఎం అన్నారు. కేటీఆర్‌కు జన్వాడలో 50 ఎకరాల ఫామ్ హౌజ్ ఉందని అందులో 25 ఎకరాలు ఇవ్వాలన్నారు. 'ఇవన్నీ దోచుకున్నవే కదా మీ తాతల నుంచి వచ్చినవి కాదు కదా 2009 నుంచి మీ ఆస్తులు ఎలా పెరుగుతూ వచ్చాయి.' అని కేటీఆర్‌ను సీఎం రేవంత్ ప్రశ్నించారు. రేస్ కోర్సు బయటకు తరలిద్దామని.. అంబర్‌పేటలో ఉన్న పోలీస్ అకాడమీని బయటకు తరలిద్దామన్న సీఎం.. అందులో పేదలకు ఇళ్లు కట్టిద్దామని చెప్పారు. పేదలకు న్యాయం చేయడానికి ఒక కమిటీని వేస్తామని అందులో ఈటెల రాజేందర్, కేటీఆర్, హరీష్ రావు, పొన్నం ప్రభాకర్‌ను సభ్యులుగా నియమిస్తామన్నారు. పేదల బాధ తనకు తెలుసునని ఏ పని చేసినా అడ్డుపడొద్దని రేవంత్ విజ్ఞప్తి చేశారు. కేటీఆర్ దీక్షపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. రెండు లక్షల వరకు ఉన్న రైతులందరికీ రుణమాఫీ చేశామని సీఎం పునరుద్ఘాటించారు. రెండు లక్షలపైన రుణం ఉన్న వారికి.. పైన డబ్బులు కడితే మిగతావి ఇస్తామని చెప్పామన్నారు. రుణమాఫీ జరగలేదని కేటీఆర్ దీక్ష చేపట్టారని విమర్శించారు. రెండు లక్షల పైనున్న వాళ్లకు మాత్రమే రుణమాఫీ జరగలేదని సీఎం వివరించారు. రైతులు ఎవరూ వీరిని నమ్మొద్దని హితవు చెప్పారు రేవంత్. ఏమైనా సమస్యలుంటే కలెక్టర్‌ను కలిసి అడగాలని సమస్యను పరిష్కరిస్తారన్నారు. సోషల్ మీడియాతో అధికారంలోకి వస్తామని బీఆర్ఎస్ నాయకులు కలలు కంటున్నారని.. చిల్లర పనులు చేస్తే చర్లపల్లి జైలుకు వెళతారని చురకలంటించారు సీఎం. ఇదే సమయంలో చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్‌కు మంత్రి పదవిపై సీఎం రేవంత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల్లో వెంకట స్వామి కుటుంబం పాత్ర ఖచ్చితంగా ఉంటుందన్నారు. అంతేకాదు.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ మరుగున పడొద్దని కాకా ఆలోచించారన్నారు. సోనియాగాంధీ, ప్రణబ్ ముఖర్జీని ఒప్పించి టీఆర్ఎస్‌తో పొత్తు కుదిర్చారన్నారు. టీఆర్ఎస్‌కు 42 ఎమ్మెల్యే, 5 ఎంపీ సీట్లు ఇప్పించడానికి ప్రధాన కారణం కాకా నే అని అన్నారు. కాకా వల్లనే ఆనాడు బీఆర్ఎస్(టీఆర్ఎస్) బలపడిరదన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత అసూయతో కాకాను వదిలేశారని సీఎం విమర్శించారు. మల్లిఖార్జున ఖర్గే సూచనతో వివేక్ వెంకటస్వామిని తిరిగి కాంగ్రెస్‌లోకి తీసుకువచ్చానని రేవంత్ రెడ్డి చెప్పారు. వెంకటస్వామి సూచన మేరకే ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు చేపట్టారని.. తుమ్మిడి హట్టి వద్ద ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును నిర్మిస్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మన కళ్లముందే కట్టడం, కూలిపోవడం కూడా జరిగిందని సీఎం విమర్శించారు.



తెలంగాణ ఆచార సాంప్రదాయమైన బతుకమ్మ పండుగను మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో రెవెన్యూ, శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, కలెక్టరేట్ మహిళ అధికారులు, ఆనందంగా బతుకమ్మ ఆడుతూ పాటలు పాడారు.

-మేడ్చల్ కలెక్టరేట్ అక్టోబర్5 (నిఘా న్యూస్):



## మున్సిపాలిటీలో విలీనం చేసినా అభివృద్ధి జాడలేదు

తిరుపతి అక్టోబర్ 5 (నిఘా న్యూస్): ఇటీవల కాలంలో తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలోకి ఉప్పరపాలెం ,శెట్టిపల్లి ,పంచాయతీలను ప్రభుత్వ ఆదేశాల మేరకు విలీనం చేయడం జరిగింద అప్పటినుండి ఇప్పటివరకు గతంలో ఎలా ఉన్నా అలానే ఆ పంచాయతీ పరిస్థితులు ఉన్నాయని ఆ రెండు పంచాయితీల ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. పేరుకు మాత్రమే విలీనం అని చెప్పి అయినప్పటికీ ఇప్పటివరకు మునిసిపాలిటీ పారిశుద్ధ కార్మికులు గాని అధికారులు కానీ ఈ ప్రాంతం వైపు కన్నెత్తి చూసిన సందర్భాలు మున్సిపాలిటీ అంటేనే అభివృద్ధి చేయాల్సింది పోయి ఇప్పటివరకు వీధిలైట్లు,రోడ్లు, మౌలిక సదుపాయాలు కల్పించకపోవడం బాధాకరమని వాపోతున్నారు. వసతులు కల్పించాలని ఎన్నోసార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లి కోరగా నిమ్మకు నీరు పెట్టినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. గ్రామంలో రోజు నిత్యం పాములు తేలు,వివిధ రకాలైన విషపురుగులు తిరుగుతూ ఇక్కడ ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సీజనల్ వ్యాధులు పట్ల రెండు పంచాయతీల ప్రజలు ప్రాణాల అరచేతిలో పెట్టుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డెంగ్యూ జ్వరాలు వలన ఇక్కడ ప్రజలు ఇబ్బందులు పడుతుంటే వైద్య సిబ్బంది వచ్చి ఏమాత్రం విచారించిన పాపాన పోలేదని వాపోయారు. స్థానిక ఎమ్మెల్యే ఇప్పటివరకు విలీనమైన రెండు పంచాయతీల ప్రజల కష్టాలను తెలుసుకోవడం విడ్డూరంగా ఉందని విమర్శలు గుర్తిస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి ఇది నిమిషం రెండు పంచాయతీలు ప్రజలకు చెప్పిన మాట ప్రకారం మూలిక వసతులు తో పాటు అభివృద్ధి పనులు చేపట్టాలని కోరుతున్నారు.

## సచివాలయంలో బతుకమ్మ వేడుకలు

హైదరాబాద్ అక్టోబర్ 5 (నిఘా న్యూస్): డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ ఉత్సవాలను శనివారం సాయంత్రం అత్యంత ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనుసూయ ముఖ్య అతిథిగా హాజర య్యారు. తెలంగాణ సచివాలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ బతుకమ్మ ఉత్సవాలలో సచివాలయంలోని ఉన్నతాధికారుల నుండి అన్ని స్థాయిల్లోని మహిళా ఉద్యోగులు అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో మహిళా ఉద్యోగులు, వారి పిల్లలు, చిన్నారులు అంతా ఒక చోట చేరి ఆట పాటలతో సంబరాలు చేశారు. దాండియా, బతుకమ్మ ఆటపాటల మధ్య జరిగిన ఈ ఉత్సవాలలో సచివాలయ ఉన్నతాధికారులు, ఉద్యోగుల సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముగిసిన హర్యానా అసెంబ్లీ ఎన్నికలు

చండీగఢ్ అక్టోబర్ 5 (నిఘా న్యూస్): హరియాణా అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సమయం ముగిసింది. రాష్ట్రంలోని మొత్తం 90 స్థానాల్లో 1,031 మంది అభ్యర్థుల భవితవ్యం ఈవీఎంలలో నిక్షిప్తమైంది. శనివారం ఉదయం 7 గంటలకు ఓటింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. సాయంత్రం 5 గంటల నాటికి దాదాపు 61 శాతం పోలింగ్ నమోదైనట్లు సమాచారం. ఈ నెల 8న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో 68 శాతం ఓటింగ్ నమోద్కెంది. పదేళ్లుగా రాష్ట్రాన్ని పాలిస్తున్న భాజపా హ్యాట్రిక్ కొట్టాలని ఉవ్విళ్లూరుతోంది. అయితే దీర్ఘకాలంగా అధికారంలో ఉండటంతో ప్రజల్లో పెరిగిన వ్యతిరేకతతో పాటు కుల సమీకరణాలు ఆ పార్టీకి ఈసారి ప్రతికూలంగా మారే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. జాట్‌లు, ఎస్సీల మద్దతుతో కాంగ్రెస్‌లో జోష్ నెలకొంది. ఆ రెండు వర్గాలూ ప్రస్తుతం మాజీ ముఖ్యమంత్రి భూపీందర్‌సింగ్ హుడా నేతృత్వంలోని హస్తం పార్టీకి అనుకూలంగా ఉన్నట్లు సంకేతాలు కనిపిస్తున్నాయి. పారిస్ ఒలింపిక్స్ డబుల్ పతకాలు సాధించిన స్టార్ షూటర్ మను బాకర్, హరియాణా ముఖ్యమంత్రి, భాజపా అభ్యర్థి నాయబ్ సింగ్ సైనీ, కేంద్రమంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్, కృషణ్ పాల్ గుర్జార్, గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్, మాజీ రెజ్లర్, కాంగ్రెస్ అభ్యర్థి వినేశ్ ఫొగాట్, మాజీ ఉప ముఖ్యమంత్రి దుశ్యంత్ చౌటాలా, భారత సంపన్న మహిళ, స్వతంత్ర అభ్యర్థి సావిత్రి జిందాల్ తదితర ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు.

## టీటీడీలో ప్రక్షాళన ప్రారంభం

మొదటి పేజీ తరువాయి...

ఎప్పుడూ ఉంటుంది. భక్తల మనోభావాలకు, సాంప్రదాయాలకు అనుగుణంగా తిరుమలలో ప్రసాదం ఉంటుంది. శ్రీవారి సేవకులకు కూడా కెపాసిటీ బిల్డింగ్ చేస్తాం. తిరుమలలో మళ్లీ పూర్వవైభవం తీసుకొస్తాం. దివ్యక్షేత్రం పవిత్రతకు భంగం కలగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నుండి టీటీడీ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాం. లడ్డు ప్రసాదంతో పాటు, అన్నప్రసాదం, ఇతర ప్రసాదాల్లో రాబోయే రోజుల్లో పరీక్షలు ఉంటాయి.నేను నిద్ర లేచిన సమయంలోనైనానాకు కష్టం వచ్చిన ప్రతిసారి వెంకటేశ్వరున్ని తలచుకుంటాను. తిరుమల కొండపై పని చేసేవారు, కొండకు వచ్చేవారు పవిత్రంగా ఉండాలి. ప్రపంచంలో ఉండే హిందువుల మనోభావాలకు ఈ తిరుమల కేంద్ర బిందువు ఆ ఎకో సిస్టం కాపాడతాం. ఎన్టీఆర్ హయాంలో అన్నదానం ప్రారంభమైంది. ఏ ప్రాంతంలో లేని విధంగా ఒక దేవుడి సన్నిధిలో అన్నదానం జరుగుతోంది. నాడు రెండు,మూడు వేల మందితో ప్రారంభమై నేడు 3 లక్షల మందికి అన్నదానం జరుగుతోంది. అన్నదానం, ప్రాణదానం కార్యక్రమాలను మరింత స్ట్రీమ్ లైన్ చేస్తాం. క్యూ మేనేజ్ మెంట్ కూడా సరిగా చేపట్టాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చాం. పరిశుభ్రత, ప్రసాదం నాణ్యత, మేనేజ్ మెంట్ లో కూడా మార్పు వచ్చింది.దీంతో భక్తులు హర్షిస్తున్నారని సీఎం అన్నారు.

## హర్యానాలో కాంగ్రెస్‌కే పట్టం

మొదటి పేజీ తరువాయి...

సర్వే ప్రకారం కాంగ్రెస్- 55, బీజేపీ- 26, ఐఎన్ఎల్డీ 2-3, జేజేపీ 0-1, ఇండిపెండెంట్లు 3-5 స్థానాలు గెలిచే అవకాశం ఉంది. హర్యానాలో మొత్తం 90 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. అధికారం చేపట్టాలంటే 46 సీట్లు కైవసం చేసుకోవాలి. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ ఆధిక్యంలో ఉన్నట్లు పీపుల్స్ పల్స్ ప్రకటించింది. తన ప్రత్యర్థి బీజేపీపై 7 నుంచి 8 శాతం ఓట్ల ఆధిక్యత ప్రదర్శించే అవకాశం ఉందని అభిప్రాయం వ్యక్తం చేసింది. పీపుల్స్ పల్స్ సర్వే ప్రకారం.. హర్యానాలో కాంగ్రెస్ పార్టీకి 45 శాతం, బీజేపీకి 38 శాతం, ఐఎన్ఎల్డీ-బీఎస్పీ కూటమికి 5.2 శాతం, ఆప్ పార్టీకి 1 శాతం, జేజేపీకి 1 శాతం లోపు, ఇతరులకు 10 శాతం ఓట్లు వచ్చే అవకాశం ఉంది. సీఎం ఎవరైతే బాగుంటుందన్న అంశంపైనా ప్రజలు తమ అభిప్రాయాన్ని కుండబద్దలు కొట్టారు. కాంగ్రెస్ వైపే మొగ్గు చూపారు. సీఎల్పీ లీడర్ భూపీందర్ సింగ్ హూడాకు 39 శాతం, సిట్టింగ్ సీఎం నయాబ్ సింగ్ సైనీకి 28 శాతం, కాంగ్రెస్ ఎంపీ కుమారీ సెల్జాకు 10 శాతం, కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌కు 6 శాతం మంది ఈ ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి కావాలని మద్దతిస్తున్నారని పీపుల్స్‌పల్స్ పేర్కొంది. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన పోటీ జాతీయ పార్టీలు బీజేపీ, కాంగ్రెస్ మధ్యే ఉంటుందని పీపుల్స్ పల్స్ సర్వే పేర్కొంది. ప్రాంతీయ పార్టీలు ఇండియన్ నేషనల్ లోక్‌దళ్, జననాయక్ జనతా పార్టీలు బలహీనపడ్డాయని సర్వే నివేదికలో పేర్కొంది. ఈ ఎన్నికల్లో స్థానిక అంశాలు ప్రభావితం చేశాయని అంచనా వేసింది. స్థానిక ఎమ్మెల్యే పనితీరు, మౌలిక సదుపాయాల కల్పన, స్థానిక సమస్యల ఆధారంగా ప్రజలు ఓటు వేశారని పీపుల్స్ పల్స్ తెలిపింది. ఓటర్లు జాతీయ అంశాలకు పెద్దగా ప్రాధాన్యం ఇవ్వకపోవడంతో ప్రధాని మోదీ ప్రభావం ఈ ఎన్నికల్లో కనిపించలేదు. వీటికి తోడు నిరుద్యోగం, అగ్నీవీర్ పథకం, రైతు సమస్యలు, ధరల పెరుగుదల హర్యానాలో ప్రధాన సమస్యలుగా ఉన్నాయి. పదేళ్ల ప్రభుత్వ వ్యతిరేకతకు తోడుగా రాష్ట్రంలో రైతులు, రెజ్లర్లు, యువత బీజేపీకి



వ్యతిరేకంగా ఉన్నట్టు పీపుల్స్ పల్స్ సర్వేలో వెల్లడయింది. ఎగ్జిట్ పోల్స్‌లో కాంగ్రెస్ పార్టీకే హర్యానా ప్రజలు పట్టం గట్టినట్లు చెబుతున్నాయి. పీపుల్స్ పల్స్ ఎగ్జిట్ పోల్స్ ప్రకారం హర్యానాలో ప్రధాన పోటీ జాతీయ పార్టీలు బీజేపీ, కాంగ్రెస్ మధ్యే ఉంది. ప్రాంతీయ పార్టీలు ఇండియన్ నేషనల్ లోక్ దళ్, జననాయక్ జనతా పార్టీలు బలహీనపడ్డాయి-. ఈ ఎన్నికల్లో స్థానిక అంశాలు కీలకపాత్ర పోషించాయి. స్థానిక ఎమ్మెల్యే పనితీరు, మౌలిక సదుపాయాల కల్పన, స్థానిక సమస్యల ఆధారంగా ప్రజలు ఓటు వేశారని పీపుల్స్ పల్స్ వెల్లడిరచింది. ఓటర్లు జాతీయ అంశాలకు పెద్దగా ప్రాధాన్యం ఇవ్వకపోవడంతో ప్రధాని మోదీ ప్రభావం ఈ ఎన్నికల్లో కనిపించలేదు. నిరుద్యోగం, అగ్నీవీర్ పథకం, రైతు సమస్యలు, ధరల పెరుగుదల.. హర్యానాలో ప్రధాన సమస్యలుగా ఉన్నాయి. పదేళ్ల ప్రభుత్వ వ్యతిరేకతకు తోడుగా రాష్ట్రంలో రైతులు, రెజ్లర్లు, యువత బీజేపీకి వ్యతిరేకంగా ఉన్నట్టు పీపుల్స్ పల్స్ సర్వేలో వెల్లడయింది.

## 20 వేల కోట్ల కిసాన్ సమ్మాన్ నిధుల విడుదల

మొదటి పేజీ తరువాయి...

ఖాతాల్లో దాదాపు రూ.20వేలకోట్లు జమ కానున్నాయి. ఈ సందర్భంగా నమో షెత్కారీ మహాసమ్మాన్ నిధి యోజన సైతం ప్రారంభించారు. దేశవ్యాప్తంగా రైతులకు కేంద్ర ప్రభుత్వం ఏటా రూ.6వేల చొప్పున మూడు విడుతల్లో కిసాన్ సమ్మాన్ నిధిని నేరుగా రైతుల ఖాతాల్లో సమ చేస్తున్న విషయం తెలిసిందే. తొలి విడుతలో ఏప్రిల్ జూల్కై మధ్య.. రెండో విడుతలో ఆగస్టు- నవంబర్.. మూడో విడుతలో డిసెంబర్-మార్చి మధ్య కేంద్రం సాయాన్ని రైతులకు అందిస్తున్నది. ఇక ఇప్పటి వరకు రూ.3.45 లక్షల కోట్ల నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసింది. కిసాన్ నిధులు సమ కాని రైతులు తప్పనిసరిగా ఈ-కేవైసీ చేయించుకోవాలని.. ఇందు కోసం అధికారిక వెబ్‌సైట్‌లో సంప్రదించాలని కేంద్ర సూచించింది. ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్, కేంద్రమంత్రులు శివరాజ్ సింగ్ చౌహాన్, రాజీవ్ రంజన్ సింగ్, మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే, ఉప ముఖ్యమంత్రులు దేవేంద్ర ఫడ్నవిస్, అజిత్ పవార్, మంత్రి సంజయ్ రాథోడ్ పాల్గొన్నారు. వెబ్‌కాస్ట్ ద్వారా దేశ వ్యాప్తంగా 732 కృషి విజ్ఞాన కేంద్రాలు (కెవికెలు), 1 లక్షకు పైగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, 5 లక్షల కామన్ సర్వీస్ సెంటర్‌లతో సహా దాదాపు 2.5 కోట్ల మంది రైతులు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. పీఎం కిసాన్ నిధుల విడుదల రోజును.. పీఎం కిసాన్ ఉత్సవ్ దివస్‌గా జరుపుకుంటూ వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పథకం ద్వారా రైతులకు ప్రత్యక్ష ఆర్థిక సహాయం అందించి.. తద్వారా వారి జీవనోపాధిని పెంచడానికి ప్రభుత్వం చేస్తోందని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకాన్ని 24 ఫిబ్రవరి 2019న ప్రారంభించారు. ఈ పతకం కింద భూమి కలిగిన ప్రతి రైతుకు మూడు సమాన వాయిదాల చొప్పున సంవత్సరానికి రూ. 6,000 అందిస్తోంది. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకంలో భాగంగా ఇప్పటి వరకు 18 విడతలు నిధులు పంపిణీ చేయగా.. ఈ మొత్తం రూ. 3.45 లక్షల కోట్లు దాటిందని, దేశ వ్యాప్తంగా 11 కోట్ల మందికి పైగా రైతులు లబ్ధి పొందారని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.



## మూసీ నిర్వాసితుల కోసం ప్రత్యేక కమిటీ

మొదటి పేజీ తరువాయి...

చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. మూసీ నది ప్రక్షాళన, సుందరీకరణపై రేవంత్ రెడ్డి సర్కార్ దృష్టి పెట్టిన సంగతి తెలిసిందే. అందులో భాగంగా నిర్వాసితులు అవుతున్న వారికి ఇప్పటికే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం.. తాజాగా వారి విషయంలో ఈ కీలక నిర్ణయం తీసుకుంది. మూసీ పరివాహక ప్రాంత ప్రజలను తరలించేందుకు కాంగ్రెస్ సర్కార్ ఇప్పటికే ఏర్పాట్లు ముమ్మరం చేస్తోంది. అయితే వారి నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తున్న నేపథ్యంలో వారిని బుజ్జగించే ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలోనే వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు సహా వారి జీవనోపాధి కోసం కమిటీని నియమించింది. ఈ ప్రత్యేక కమిటీ మూసీ బాధితులకు ఏ విధంగా ఉపాధి కల్పించవచ్చున్న అంశంపై అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనుంది. మరోవైపు శనివారం కాకా జయంతి సందర్భంగా మూసీ నిర్వాసితులను ఆదుకునే అంశంపై ఆయన కీలక ప్రకటన చేశారు. వారికి తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం వారందరినీ ఆదుకుంటుందన్నారు. ఎవరినీ అనాథలను చేయబోమన్నారు. ప్రత్యామ్నాయం చూపిస్తామని రేవంత్ రెడ్డి హామీఇచ్చారు. ఎవరైనా వచ్చి రెచ్చగొడితే వారి మాటలను నమ్మొదని, వారి ఫామ్ హౌజ్‌లను కాపాడుకోవడానికే డ్రామాలాడుతున్నారని సీఎం చెప్పారు. నిర్వాసితులు అధ్కైర్యపడొద్దని, ప్రత్యామ్నాయం చూపిస్తామన్నారు. మూసీ దగ్గర ఉన్న వాళ్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కాళేశ్వరంలో ఒక్క కుటుంబమే రూ.లక్ష కోట్లు మింగిందంటూ కేసీఆర్ కుటుంబం టార్గెట్‌గా తీవ్ర ఆరోపణలు చేశారు. మూసీ బాధితులు అందరినీ ఆదుకోవడానికి పట్టుమని రూ.10వేల కోట్లు కూడా కావన్నారు. పేదల కోసం పదివేల కోట్లు ఖర్చు పెట్టడానికి ప్రభుత్వం వెనకాడబోదని సీఎం అన్నారు.

## మహారాష్ట్ర పర్యటనలో ప్రధాని మోడీ

ముంబై, అక్టోబర్ 5 (నిఘా న్యూస్): మహారాష్ట్ర పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ వాశిమ్ జిల్లాలోని మాతా జగదంబ ఆలయాన్ని సందర్శించారు. అక్కడ నవరాత్రులు పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేశ ప్రజలందరూ అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరుతూ పూజ నిర్వహించారు. అనంతరం, గుడిలోని సంప్రదాయిక ఢోల్‌ను వాయించారు. స్థానిక సంస్కృతి సంప్రదాయాల్లో మోదీ ఉత్సాహంగా మమేకమవడం చూసిన స్థానికులు హర్షధ్వానాలు చేశారు. భక్తులందరూ జయజయధ్వానాలు చేస్తూ అయ్యవారి నామస్మరణలో తరించారు. ఈ సందర్భంగా ప్రధాని నవరాత్రి వేడుక గొప్పదనాన్ని కీర్తించారు. కోట్ల మంది ప్రజలు ఈ పండుగ సందర్భంగా అమ్మవారిని కొలిచి తరిస్తారని అన్నారు. కాగా, ఆలయ సందర్శన సందర్భంగా మోదీ వెంట మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిండే, ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ కూడా ఉన్నారు. మోదీతో కలిసి పూజలో పాల్గొన్నారు. అనంతరం



మోదీ.. సంత్ సేవాలాల్ మహరాజ్, సంత్ రామారావ్ మహరాజ్ సమాధులను సందర్శించి నివాళులు అర్పించారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని బంజార జనుల సంస్కృతి, కళారూపాలను ప్రదర్శించే బంజారా విరాసత్ మ్యూజియంను ప్రారంభించారు. వ్యవసాయ, పశు సంవర్ధక శాఖలకు సంబంధించి రూ.23,300 కోట్ల విలువైన పలు ప్రాజెక్టులను కూడా ప్రారంభించారు. రోజు ఉదయం నాదేండ్ ఎయిర్‌పోర్టులో దిగిన ప్రధాని హెలికాప్టర్ ద్వారా వాశిమ్ జిల్లాలోని మాతా జగదంబ మందిరాన్ని చేరుకున్నారు. తదుపరి ఆయన థానే, పూణెల్లో పలు మౌలిక వసతుల ప్రాజెక్టులు కూడా ప్రారంభిస్తారు. అనంతరం, 18వ విడత పీఎమ్- కిసాన్ సమ్మాన్ నిధులను స్థానిక రైతులకు పంపిణీ చేయనున్నారు. ఈ విడతలో మొత్తం రూ.20 వేల కోట్ల నిధులను సుమారు 9.4 కోట్ల మంది రైతులకు మంజూరు చేసేందుకు ప్రభుత్వం గతంలో నిర్ణయించింది. దీంతో, ఈ పథకంలో రైతులకు మొత్తం రూ.3.45 లక్షల కోట్ల నిధులు బదిలీ చేసినట్టు అవుతుందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.



## వైభవంగా తిరుమల బ్రహ్మోత్సవాలు

మొదటి పేజీ తరువాయి...

దర్శించుకున్నారు. హంస వాహనసేవలో శ్రీ మలయప్పస్వామి వారు జ్ఞానమూర్తిగా ప్రకాశిస్తాడు. ఐతిహ్యానుసారం బ్రహ్మ వాహనమైన హంస జ్ఞానానికి ప్రతీక.అందుకే ఉపనిషత్తులు పరమాత్మతో సంయోగం చెందిన మహనీయులను పరమహంసగా అభివర్ణిస్తున్నాయి. శ్రీవారు భక్తులలో అహంభావాన్ని తొలగించి జ్ఞానసిద్ధి, బ్రహ్మపద ప్రాప్తి కలిగించేందుకే హంస వాహనాన్ని అధిరోహిస్తాడని పురాణాలు ఘోషిస్తున్నాయి.వాహనసేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఈవో జె. శ్యామల రావు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జెఈవోలు గౌతమి, వీరబ్రహ్మం, సివిఎస్వో శ్రీధర్, ఇతర అధికారులు పాల్గొన్నారు. శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో రెండవ రోజైన శనివారం రాత్రి హంస వాహన సేవలో టీటీడీ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో నిర్వహించిన కళా బృందాల ప్రదర్శనలు భక్తులకు ఆధ్యాత్మికానందం కలిగించాయి. ఐదు రాష్ట్రాలకు చెందిన కళాకారులు 18 కళాబృందాలు 511 మంది కళాకారులు ప్రదర్శన లిచ్చారు. తిరుపతి శ్రీ వేంకటేశ్వర సంగీత నృత్య కళాశాల విద్యార్థులచే భరతనాట్యం, మహారాష్ట్ర కు చెందిన గీతా బృందం కథక్ నృత్యం ప్రదర్శించారు. కర్నాటకకు చెందిన డాక్టర్ రక్షాకార్తిక్ దీప నృత్యం కనువిందు చేసింది. పంజాబ్ రాష్ట్రానికి చెందిన అజయ్ బృందం తప్ప నృత్యంతోను, బెంగళూరుకు చెందిన సుజేంద్ర బాబు బృందం దశావతారం రూపకంతోను అలరించారు. మహారాష్ట్రకు చెందిన నరేంద్ర బృందం బంగ్రా నృత్యంతోను, హైదరాబాద్ కు చెందిన అర్చన బృందం పద్మావతీ పరిణయంతోను, బెంగళూరు చెందిన అనన్య బృందం కాళింగమర్ధనం రూపకంతోను, బెంగళూరుకు చెందిన తరుణారెడ్డి బృందం మయూర నృత్యంతోను, కర్నాటకకు చెందిన విజయలక్ష్మి బృందం కురవంజి నృత్యం తోను, కర్నాటకకు చెందిన మహేష్ కూమార్ డొల్లుకునిత కళా విన్యాసంతోను, రాజస్థాన్ కు చెందిన రామ్ బృందం నౌప్త కళా విన్యాసంతోను, తమిళనాడుకు చెందిన ధరణి కశ్యప్ బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనతోను, తిరుపతి పట్టణానికి చెందిన డాక్టర్ మురళీ కృష్ణ బృందం మోహినియాట్టంతోను, తూర్పు గోదావరి, హైదరాబాద్, తిరుపతికి చెందిన వీరవేణి, శివలక్ష్మి, తులసీపద్మ, బృందాలు కోలాటాలతో అలరించారు.

## మనిషి అన్నాక దేవుడంటే భయం భక్తి ఉండాలి

మొదటి పేజీ తరువాయి...

దారుణంగా వ్యవహరించినా చంద్రబాబులో కనీస పశ్చాత్తాపం కనిపించడం లేదని విమర్శలు గుప్పించారు. చంద్రబాబు అబద్ధం మీద అబద్దాలను చెప్పుకుంటూ పోతున్నారని మండిపడ్డారు. ఇక, మనిషి అన్నాక కొద్దిగాన్కైనా దేవుడంటే భయం, భక్తి ఉండాలని అన్నారు. ఇంత దారుణంగా సుప్రీంకోర్టు వ్యాఖ్యల్ని వక్రీకరణ చేయడం దారుణమని చెప్పుకొచ్చారు. గౌరవనీయుల్కైన సుప్రీంకోర్టు న్యాయమూర్తులు అనిశినిపై తీవ్ర వ్యాఖ్యలు చేసినప్పటికీ.. లడ్డూ ప్రసాదం విషయాన్ని టీడీపీ ఇంకా రాజకీయం చేస్తూనే ఉందంటూ వైఎస్ జగన్ తీవ్రంగా ఆరోపించారు.

## వలస కార్మికులపై నిర్లక్ష్యం

### సుప్రీం ఆగ్రహం

న్యూఢిల్లీ అక్టోబర్ 5 (నిఘా న్యూస్): రేషన్ కార్డుల కోసం ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకున్న వలస కార్మికులకు కార్డుల జారీలో జాప్యం చేస్తున్న రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. రాష్ట్రాల తీరు ఆందోళనకరమని, ఈ విషయంలో తమకు ఇక ఓపిక నశించిందని పేర్కొంది. ఈ అంశంలో ఎలాంటి ఉదాసీనతకు చోటులేదని మరోసారి స్పష్టంగా చెబుతు న్నాం. ఇక మాకు ఓపిక నశించింది. మా ఉత్తర్వులను పాటించేందుకు మీకు చివరి అవకాశం ఇస్తున్నాం. లేదంటే మీ కార్యదర్శులు కోర్టుకు రావాల్సి ఉంటుందని సుప్రీంకోర్టు ధర్మాసనం హెచ్చరించింది. ఈ వ్యవహారంపై నవంబరు 19లోగా కేంద్రం, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. కొవిడ్ సమయంలో వలస కార్మికులు ఎదుర్కొన్న ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని, సర్వోన్నత న్యాయస్థానం 2020లో దీనిపై సుమోటోగా విచారణ చేపట్టింది. ఈ క్రమంలోనే జాతీయ ఆహార భద్రత చట్టం కింద కోటాతో సంబంధం లేకుండా.. ఈ-శ్రమ్ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకున్న దాదాపు 8 కోట్ల వలస కార్మికులకు రేషన్ కార్డులు జారీ చేయాలని 2021లో అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను ఆదేశించింది. అయితే, ఇప్పటివరకు కొన్ని రాష్ట్రాలు మాత్రమే ఈ ప్రక్రియను పూర్తి చేయగా మిగతా రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలు జాప్యం చేస్తున్నాయి. దీంతో సుప్రీంకోర్టు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది.

## రోడ్డు పనులు ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 5 (నిఘా న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం 125 డివిజన్ లోని సుభాష్ చంద్రబోస్ నగర్ లో సీసీ రోడ్ పూర్తిగా పాడువటంతో బస్తి వాసులకు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో బస్తి వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని గత నెల సంప్రదించగా వెంటనే సమ్యసపై స్పందించి ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి 15 లక్షలు మంజూరు చేయించి ప్రారంభించిన కోలన్ హన్మంత్ రెడ్డి. అనంతరం బస్తి వాసులు శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు ఎండి.నాయక్, సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, బోయిని వెంకటేష్ బలరాం, పత్తి శ్రీనివాస్, శ్రీనివాస రావు, షేక్ అహ్మద్, అజయ్, పాండు మహేష్, కాలీమ్, రహీమ్, రహిమాన్ వహీద్, ఆజాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఫుడ్ ప్రాసెసింగ్ పై విద్యార్థులకు అవగాహన



**చంద్రగిరి, అక్టోబర్ 5 (నిఘా న్యూస్):** పాకాల మండలం పాకాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు టైమ్స్ సెంటర్స్ ఫర్ లర్నింగ్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఇంటర్న్ షిప్ శిక్షణ తరగతులు భాగంగా ఫుడ్ ప్రాసెసింగ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని పాకాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మహమ్మద్ రఫీ శనివారం తెలియజేశారు. పదో తరగతి విద్యార్థులకు పది రోజులపాటు శివశక్తి బేకరీలో కేకు,బ్రెడ్,పప్స్ వంటి పదార్థాలు తయారీ విధానం చూసి తర్ఫీదు పొంది,ఫుడ్ ప్రాసెసింగ్ మీద అవగాహన పెంపొందించుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ ప్రాసెసింగ్ ఒకేషనల్ ట్రైనర్ హేమకృష్ణ విద్యార్థులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు విరాళం

### మాజీ తెలుగు యువత అధ్యక్షుడు మాన్యం కిషోర్



**చంద్రగిరి, అక్టోబర్ 5 (నిఘా న్యూస్):** పాకాల మండలం మాజీ తెలుగు యువత అధ్యక్షుడు మాన్యం కిషోర్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు విజయవాడ వరద బాధితుల సహాయార్థం కోసం లక్ష రూపాయల చెక్కును అందజేశారు. వరద బాధితులకు తన వంతుగా సహాయం చేయడానికి ముందుకు వచ్చిన మాజీ తెలుగు యువత అధ్యక్షుడు మాన్యం కిషోర్ ని ముఖ్యమంత్రి అభినందించారు. ఆపద వచ్చినప్పుడు ప్రతి ఒక్కరూ ఇలాగే స్పందించి సహాయ సహకారాలు అందించడానికి ముందుకు రావాలని పేర్కొన్నారు.

## వేములవాడలో వీధులన్నీ జలమయం

### భారీ వర్షంతో భక్తులకు తప్పని తిప్పలు



**వేములవాడ, అక్టోబర్ 5 (నిఘా న్యూస్):** వేములవాడలో బారి వర్షం వేములవాడ పట్టణంలో భారీ వర్షం కురిసింది. దీంతో పట్టణంలో చాలా ప్రాంతాలు జలమయం అయ్యాయి. దాదాపు గంట పాటు భారీ వర్షం కురవడంతో రాజన్న ఆలయ పరిసరాలు జలమయమయ్యాయి. దుకాణాల్లోకి వరద నీరు వెళ్లడంతో దుకాణంలో సామానులు పూర్తి తడిసి పోయాయి, దీంతో రాజన్న భక్తులు, పలు వీధులలో దేవి నవరాత్రి మండ పాలు ఏర్పాటు చేసుకొన్నవారు ఇబ్బందులు పడ్డారు భారీ వరద నీరు ఆలయ పరిసరాల్లోకి రావడంతో నీటిలోనే భక్తులు ఇబ్బందులు పడుతూ వెళ్లారు.

## అన్నపూర్ణాదేవిగా అమ్మవారి దర్శనం



**అంబర్ పేట్, అక్టోబర్ 5(నిఘా న్యూస్):** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అంబర్ పేట మహంకాళి అమ్మవారు శనివారం అన్నపూర్ణ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు, కుంకుమార్చన, హెూమాధి కార్యక్రమాలు జరిగాయి. కుంకుమార్చన కార్యక్రమంలో వందలాదిమంది మహిళలు పాల్గొన్నారు. అనంతరం రంగా ప్రదీప్ గౌడ్, బిందు శశికాంత్ గౌడ్ ల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థాన సేవాసమితి చైర్మన్ జ్ఞానేశ్వర్ గౌడ్, వైస్ చైర్మన్ లక్ష్మణ్ గౌడ్, చీఫ్ అడ్వైజర్ దుర్గ ప్రసాద్ రెడ్డి, అధ్యక్షుడు శంకర్ గౌడ్, ఉపాధ్యక్షుడు రంగంపల్లి రాజు, ప్రధాన కార్యదర్శి బింది మల్లికార్జున్ గౌడ్, కార్యదర్శి చెంగలి సుధాకర్, కార్యనిర్వాహక కార్యదర్శి దోమకొండ కిషోర్, కోశాధికారి గడ్డం శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొని భక్తులకు ఆసౌకర్యం కలకుండా చర్యలు తీసుకున్నారు.

# వైభవంగా పోచమ్మ వారి శిలా విగ్రహ ప్రతిష్ఠ



**మౌలాలి, అక్టోబర్ 5 (నిఘా న్యూస్):** మీర్ పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని భక్షిగూడ కాలనీలో అంగరంగ వైభవంగా శ్రీ పోచమ్మ అమ్మవారి శిలా విగ్రహ ప్రతిష్ఠ శనివారం జరిగింది. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బీఆర్ఎస్ నాయకులు బండారి నీలంరెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ పోచమ్మ అమ్మవారిని పునఃప్రతిష్ట కార్యక్రమం మంత్రోచ్చారణల మధ్య సాగింది. విగ్రహ శిఖర స్థాపనలు, అర్చన, నివేదన, నీరాజన, మంత్ర పుష్పములు తదితర పూజలు జరిగాయి. అమ్మవారి దివ్యమంగళ స్వరూపాన్ని వీక్షించేందుకు భక్తులు ఉదయం నుంచి ఆలయం వద్ద వేచి ఉన్నారు. పోచమ్మ తల్లీ విగ్రహం ఎదుట ప్రతిష్ట మూర్తిని ప్రతిష్టించారు. అనంతరం భక్తులంతా అమ్మవారి దర్శనం చేసుకున్నారు. కార్యక్రమం అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు స్థానిక నాయకులు బుచ్చిరెడ్డి, జంపాల్ రెడ్డి, హరినాద్ రెడ్డి భూపాల్ గౌడ్ నవీన్ గౌడ్, సంతోష్ అమరేందర్ రెడ్డి రవీందర్ రెడ్డి కె.వెంకట రామ్ రెడ్డి, బి. సత్తిరెడ్డి నిసార్ అహ్మద్ గోరి దండెం నరేందర్ యువకులు, అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# చిలుకా నగర్ లో రోడ్డు పనులు ప్రారంభం

**చిలుకానగర్, అక్టోబర్ 5 (నిఘా న్యూస్):** చిల్కానగర్ డివిజన్ లోని ఇందిరానగర్, ఎక్స్టెన్షన్ బ్యాంక్ కాలనీ మధ్యలో నూతన సీసీ రోడ్డు పనులను జిహెచ్ఎంసి అధికారులతో కలిసి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత పర్యవేక్షించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లోని ఇందిరానగర్, ఎక్స్టెన్షన్ బ్యాంక్ కాలనీ మధ్యలో ఉన్న పోచమ్మ ఆలయం వద్ద రోడ్డు బాగా దెబ్బతిన్నదని నూతన రోడ్డు వేయాల్సిందిగా అసోసియేషన్ సభ్యులు కోరిన వెంటనే నూతన సీసీ రోడ్డు వేయడం జరిగిందన్నారు. అదేవిధంగా చిల్కానగర్ డివిజన్ లో పెద్ద ఎత్తున నిధులకు సహకరిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి కార్పొరేటర్ గీత కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఏందిరా నగర్, బ్యాంక్ కాలనీ రెండు కాలనీల అసోసియేషన్ సభ్యులు కార్పొరేటర్ గీతకు కృతజ్ఞతలు తెలుపుతూ ఎన్నో ఏళ్ల నుంచి పోచమ్మ ఆలయం వద్ద రోడ్డు సరిగ్గా లేదని చెప్పిన వెంటనే నూతన సీసీ రోడ్డును ఏర్పాటు చేసినందుకు శాలువాతో సత్కరించి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏ.ఈ.రాజ్ కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎదుల కొండల్ రెడ్డి ఇందిరానగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ముద్ద శ్రీనివాస్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఫోటో బాలు, కొల్లూరి శ్యామ్ బంటి గౌడ్ చిన్న, బ్యాంకు కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు మనోజ్, శ్రీనివాస్ ముదిరాజ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**కాప్రా, అక్టోబర్ 5 (నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజక వర్గం అన్ని విదాలుగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం కాప్రా డివిజన్ లో అయన పర్యటించారు. గణేష్ మార్బుల్, వినాయక నగర్, అరుణ్ కాలనీ, బంజారా కాలనీలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. డివిజన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మొత్తం 75 లక్ష రూపాయల నిధులతో రోడ్డు జరుగుతున్న నిర్మాణాలకు స్థానిక కార్పొరేటర్ స్వర్ణ రాజు శివమణితో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తన దృష్టికి తెచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఆయన చెప్పారు. పార్టీలతో సంబంధం లేకుండా నియోజకవర్గ అభివృద్ధికి అందరూ ముందుకు రావాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈ సూరజ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్ నియోజకవర్గ మైనార్టీ విభాగం అధ్యక్షుడు బద్రుద్దిన్ మాజీ ప్రధాన కార్యదర్శి గిల్బర్ట్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఇంద్రయ్య, శ్రీకాంత్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కలక్టర్ ను కలిసిన టెక్కలి ఆర్డీఓ కృష్ణమూర్తి

### బాధ్యతలు స్వీకరించిన...

### శ్రీకాకుళం టెక్కలి ఆర్డీఓలు



**శ్రీకాకుళం, అక్టోబర్ 5 (నిఘా న్యూస్):** శ్రీకాకుళం, టెక్కలి ఆర్డీవోలుగా నియమితులైన కే సాయి ప్రత్యూష, ఎం.కృష్ణమూర్తిలు శనివారం బాధ్యతలు స్వీకరించారు. అంతకు మునుపు వారిరువురు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ను క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి, పుష్పగుచ్చాలను అందజేశారు. 2023 గ్రూప్-1 బ్యాచ్ కు చెందిన ఈ ఇద్దరు అధికారులు ఇటీవలే శిక్షణ పూర్తి చేసుకుని తొలిసారి ఆర్డీవోలు నియమితులయ్యారు. టెక్కలి ఆర్డిఓ కృష్ణమూర్తి ఎంటెక్ పట్టభద్రులు. ఆయన గతంలో పోలీసు శాఖలో ఎస్సైగా పదేళ్లపాటు పనిచేశారు. శ్రీకాకుళం ఆర్డీవో ప్రత్యూష ఢిల్లీ యూనివర్సిటీలో బిఏ (హానర్స్) చదివారు. చిత్తూరు జిల్లాలో పంచాయతీ సెక్రటరీగా పనిచేశారు. అనంతరం గ్రూప్-1 లో ఆర్డీవో కేడర్లో ఎంపికై శిక్షణ పొందారు. వీరిని జిల్లా కలెక్టర్ అభినందిస్తూ, వారి రెవెన్యూ డివిజనల్ పరిధిలో ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని, ప్రజలకు రెవిన్యూ సేవలను విస్తృతం చేయాలని ఆదేశించారు.

# నేడు బోనకల్లులో ఉచిత వైద్య శిబిరం

- బిపి,షుగర్,కంటి ప్రత్యేక క్యాంపును ప్రజలు సద్వినియోగించుకోవాలి
- సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు



**బోనకల్, అక్టోబర్ 5 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలో బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో అమరజీవి తూము ప్రకాశరావు జ్ఞాపకార్థంగా అక్టోబర్ 6 ఆదివారం బోనకల్లు పట్టణంలో నిర్వహించే 49వ ఉచిత క్యాంపును ప్రతి ఒక్కరూ సద్వినియోగించుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు అన్నారు. ఈ క్యాంపుకు ముఖ్య అతిథిగా ప్రముఖ విద్యావేత్త,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ జాయింట్ సెక్రటరీ కర్నాటి రామ్మోహన్ రావు విచ్చేయుచున్నారని, ప్రముఖ జనరల్ వైద్యులు టి.పవన్ కుమార్, డి.సాయికుమార్, ఎస్.లావణ్యలు వైద్యసేవలు అందించు న్నారన్నారు. కంటి వైద్య సహాయ నిపుణులు సూతగాని శ్రీకాంత్ కంటి పరీక్షలు నిర్వహించి,అతి తక్కువ ధరలకే కళ్లజోళ్లను అందజేస్తారని తెలిపారు. ఈ క్యాంపులో డయాబెటిక్, కిడ్నీ,సిరమ్ పరీక్షలు,బీపీ, ఇతర సాధారణ వ్యాధి పరీక్షలు నిర్వహించి,రూ 100కే నెలకు సరిపడ నాణ్యమైన మందులు పంపిణీ చేస్తారన్నారు. ఆదివారం ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించే ఈ క్యాంపును మండల ప్రజలు సద్వినియోగించుకోవాలని కోరారు.

# రేపు వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన




**ఖమ్మం, అక్టోబర్ 5 (నిఘా న్యూస్):** ఇజ్రాయిల్ పాలస్తీనాపై జరుపుతున్న దాడులకు నిరసనగా ఈనెల ఏడున సోమవారం ఖమ్మంలో నిరసన ప్రదర్శన నిర్వహించనున్నట్లు వామపక్షాల నేతలు తెలిపారు. వామపక్షాల సంయుక్త సమావేశం శనివారం స్థానిక గిరిప్రసాద్ భవన్ లో జరిగింది. ఈ సమావేశంలో పాత కలెక్టరేట్ ఎదురుగా గల చాకలి ఐలమ్మ విగ్రహం నుంచి జెడ్డి సెంటర్ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించాలని నిర్ణయించారు. ఇజ్రాయిల్ ఏకపక్ష దాడులకు పాల్పడుతూ యుద్ధోన్మాదంతో వ్యవహరిస్తుందని వేలాది మంది ప్రాణాలను బలిగొంటుందని వారు తెలిపారు. గాజాపై ఏడాదిగా యుద్ధం చేస్తూ భయోత్పాత వాతావరణాన్ని సృష్టిస్తుందని వారు తెలిపారు. వెంటనే ఇజ్రాయిల్ యుద్ధం ఆపాలని పశ్చిమ ఆసియా దేశాలలో శాంతిని పునరుద్ధరించేందుకు ఇజ్రాయిల్ సహకరించాలని వారు కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సిపిఎం జిల్లా కార్యదర్శి యున్న నాగేశ్వరరావు, సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ నాయకులు అవుల వెంకటేశ్వర్లు,న్యూ డెమోక్రసీ నాయకులు రాజేంద్రప్రసాద్, సిపిఐ నాయకులు తాటి వెంకటేశ్వరరావు, రావి శివరామకృష్ణ, సీపీఎం నాయకులు వై.విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## జమ్మి గడ్డలో పర్యటించిన ఎమ్మెల్యే

### సమస్యలు పరిష్కరిస్తానని హామీ



**కాప్రా, అక్టోబర్ 5 (నిఘా న్యూస్):** ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శనివారం నియోజకవర్గం పర్యటనలో బాగంగా కాప్రా సర్కిల్ జమ్మిగడ్డ లో వచ్చారు. గవర్నమెంట్ హాస్పిటల్ కు రక్షణగా నిర్మాణంలో ఉన్న కాంపౌండ్ వాల్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా బస్తీ వాసులతో ఆయన మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. మంజీర వాటర్, కరెంటు పోల్స్, డ్రైనేజ్ ప్రధాన సమస్యలు గా స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తేగా త్వరలో సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాంలో పిహెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమాదేవి, రెండవ డివిజన్ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి, కార్యదర్శి కుమార స్వామి, బిజెఆర్ కాలనీ ప్రెసిడెంట్ ఎస్ ఏ రహీమ్, రాజు, ప్రమోద్ చిన్నారావ్ కాలనీ వాసులు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## చిలుకానగర్ సిపిఎం కార్యదర్శిగా లలిత



**చిలుకానగర్, అక్టోబర్ 5 (నిఘా న్యూస్):** చిల్కానగర్ లో చిల్కానగర్ శాఖ మహాసభ జరిగింది. ఈ మహాసభలో శాఖ కార్యదర్శిగా జె. లలితను ఎన్నుకోవడం జరిగిందని ఉప్పల్ సిపిఎం పార్టీ కార్యదర్శి జే. వెంకన్న తెలిపారు. ఈ సందర్భంగా లలిత మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లోని స్థానిక సమస్యల ప్రజా సమస్యల పరిష్కారానికై నిరంతరం సిపిఎం పోరాటం చేస్తుందని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను సక్రమంగా అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిలుకానగర్ డివిజన్లోని బీరప్ప గడ్డ చిలకానగర్ ప్రాంతాలలో పేద ప్రజలు ఎక్కువగా నివసిస్తున్నారు. వారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం ఇచ్చేంతవరకు సిపిఎం పోరాడుతుందని వెల్లడించారు. కళ్యాణ్ పురి కాలనీలోని అనేక సమస్యలు పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తామని, పెట్రోలు డీజిల్ ధరలు అంతర్జాతీయంగా బేరల్ తగ్గిన కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ తగ్గించలేదని వెంటనే ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ తగ్గించాలని డిమాండ్ చేశారు. దీనివల్ల మొత్తం ప్రజల మీద నిత్యవసర సరుకుల మీద భారం పడుతుందని ధరలు విపరీతంగా పెరిగాయని తెలిపారు. రాబోయే కాలంలో కచ్చితంగా చిలుకానగర్ గడ్డపై ఎర్రజెండా ఎగురవేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు బాలరాజు, రంగయ్య, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చండీహవనం

### అన్నపూర్ణ దేవి అవతారంలో ప్రత్యేక పూజలు



**తూప్రాన్, అక్టోబర్ 5 (నిఘా న్యూస్):** తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో మహంకాళి దేవాలయంలో శనివారం దేవీ నవరాత్రుల భాగంగా చండీ హవనం అమ్మవారికి అన్నపూర్ణాదేవి అవతారంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను పురోహితులు ఉదయ్ కుమార్ శర్మ నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని సేవా సమితి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు హాజరై అన్నప్రసాద కార్యక్రమం, ప్రతిరోజు విశేష పూజలతో కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. మహా లింగార్చన శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి వారి కళ్యాణ మహోత్సవం అమ్మవారికి ప్రతినిత్యం కుంకుమార్చన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అమ్మవారి దీక్ష కార్యక్రమంలో మహిళామాతలు సుమారు 50 వరకు స్వాములు 200 పైగా అమ్మవారి మాల ధరించి నిత్యం పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు.

## స్వచ్ఛతలో ఆనంద్ బాగ్ డివిజన్ ఆదర్శం

### కార్పొరేటర్ ప్రేమ్ కుమార్



**మల్కాజిగిరి, అక్టోబర్ 5 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి సర్కిల్ ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ లో పారిశుధ్య సిబందికి చెత్త తరలించు రిక్షాలు, పుష్ కార్ట్స్ పంపిణీ చేశారు. శనివారం ప్రశాంత్ నగర్ కమ్యూనిటీ హాల్ కార్పొరేటర్ ప్రేమ కుమార్ చేతులమీదగా అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పరుశుధ్య నిర్వహణలో తమ డివిజన్ ఆదర్శంగా మారుస్తామన్నారు. అందుకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం అన్నారు. బహిరంగా ప్రదేశాలలో చెత్త వేయకుండ రంగోలి వేయుట, ఆ ప్రాంతంలో స్వచ్ఛ ఆటో టిప్పర్ ను పంపి ఇంటిలోని చెత్త వేయని వారిని గుర్తించి వారిని ఆటోకు అనుసంధానం చేయుట, అవగాహనా కార్యక్రమాలు, ర్యాలీలు, మానవహారం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నది అన్నారు. ఈ కార్యక్రమంలో సత్యమూర్తి, బాబు, సత్యనారాయణ, బ్రహ్మయ్య, సుబ్రహ్మణ్యం, రాము, రామకృష్ణ, రత్నభూషన్, చింత శ్రీనివాస్ శానిటరీ సూపర్ వైజర్, రాములు బుడంపల్లి శ్రీనివాస్, పద్మ శేఖరయ్య, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# అల్లీపురంలో.. సిపిఐ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు

**ఖమ్మం, అక్టోబర్ 5 (నిఘా న్యూస్):** ఖమ్మం నగరంలో గల కొత్తగూడెంలో సిపిఐ పార్టీ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా దేవి నవరాత్రులు, బతుకమ్మ వేడుకలు ఆటా పాటలతో కోలాహలంగా కొనసాగుతున్నాయి. పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్, కొత్తగూడెం శాఖ కార్యదర్శి ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు రావుల హనుమంతరావు లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో పాడి పంటలతో ధనధాన్యాలు కలిగి కలిసి మెలిసి జీవించాలని కోరారు. దసరా పండుగ సందర్భంగా దేవి నవరాత్రులను సిపిఐ కొత్తగూడెం శాఖ కార్యాలయ ఆవరణలో అనేక సంవత్సరాలుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి రోజు దసరా, బతుకమ్మ సంబరాల నేపథ్యంలో కార్యలయం వద్ద ఏర్పాటు చేసిన దుర్గా మాత విగ్రహం వద్ద



మహిళలు పూజలు నిర్వహిస్తూ బతుకమ్మ సంబరాలు చేసుకుంటున్నారని అన్నారు. ఖమ్మం నగరం అల్లీపురం కొత్తగూడెంలో బతుకమ్మ వేడుకలను సిపిఐ పార్టీ కొత్తగూడెం శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించటం జరిగాయి. ఈ సందర్భంగా కొత్తగూడెం డివిజన్ మహిళలు బతుకమ్మను పేర్చి పాలు, చక్కెర, పెసలు, సత్తు పిండి, బెల్లంతో నైవేద్యం సమర్పించి పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు మహిళలు వేడుకల్లో పాల్గొని గౌరమ్మ తల్లిని పూజించి, ఆట, పాటలతో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఇట్టి వేడుకల్లో సిపిఐ కొత్తగూడెం శాఖ సభ్యులు ముద్రబోయిన అప్పారావు, షేక్ .మాబు, దంతాల శ్రీకాంత్, లక్కా రోహిత్, అమరారపు యశ్వంత్,లక్క వీరయ్య, షేక్.ఫకీర్, భూమా రామ్మూర్తి, భూమా జాను, రావుల సంజీవరావు, బుడిగె వెంకన్న, అమరారపు నాగయ్య, చింతకాయల లక్ష్మినారాయణ, మాకనబోయిన పార్వతి, తుపాకుల పేరమ్మ, అమరారపు సుశీల, కటికర్ల ఉపేంద్ర, పర్వత పిచ్చమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఓటరు నమోదుకు ప్రత్యేక కౌంటర్

**మెదక్, అక్టోబర్ 5 (నిఘా న్యూస్):** మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు త్వరలో జరిగే ఎన్నికల కోసం ఓటర్ నమోదు ప్రక్రియ గత సోమవారం ప్రారంభం అయిన సంగతి తెలిసిందే నాలుగు ఉమ్మడి జిల్లాల పరిధిలో ప్రస్తుతం 15 కొత్త జిల్లాలు ఉన్నాయి. నేరుగా కానీ లేదా ఆన్లైన్లో గాని రెండు విధానాల్లో ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం ఉంది 3 సంవత్సరాలు ముందు డిగ్రీ ఉత్తీర్ణులైనవారు ఈనాలుగు జిల్లా పరిధిలో సాధారణ నివాసితులైన వారు ఫారం 18 ద్వారా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్ గా నమోదు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని ఆర్డీవో. జయచంద్రా రెడ్డి తెలియజేశారు. గత 6 సంవత్సరాల్లో కనీసం 3 సంత్సరాలు ఉన్నత పాఠశాల లేదా అంతకంటే ఎక్కువ స్థాయి గుర్తింపు ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు అయి ఉండి, ఈ నాలుగు ఉమ్మడి జిల్లాల పరిధిలో సాధారణ నివాసం ఉన్నవారు ఫారం 19 ద్వారా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ గా నమోదు చేసుకోవాలి అని ఆయన అన్నారు. అర్హులైన వారందరూ నేరుగా తహసీల్దార్ కార్యాలయంలో లేదా ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ లో గాని దరఖాస్తులను అందజేయవచ్చన్నారు.ఈ ఎమ్మెల్సీ ఎన్నిక ఓటర్ నమోదు కోసం ప్రత్యేక కౌంటర్ ను ఏర్పాటు చేసినట్లుగా ఆయన చెప్పారు. సీఈఓ తెలంగాణ అనే వెబ్ సైట్ దరఖాస్తు చేసుకోవచ్చని ఈ ఏడాది నవంబరు మొదటి వారం నాటికి కొత్త ఓటరు జాబితాను రూపొందించాలని ఎన్నికల సంఘం ఆదేశించినట్లుగా ఆయన అన్నారు.



సెప్టెంబర్ 30 నుండి నవంబర్ 6వరకు ఓటరు నమోదు ప్రక్రియ కొనసాగుతుందని ఆ తరువాత సవరణలు గడువు ఇచ్చి డిసెంబర్ 30న తుది ఓటరు జాబిత వెల్లడించనున్నారనీ అన్నారు. ఐదేళ్ల కిందట ఈ రెండు ఎమ్మెల్సీ స్థానాలకు ఓటు వేసిన వారంతా తిరిగి కొత్తగా ఓటర్ నమోదు చేసుకోవాలని పాత ఓటర్ జాబితాలో పేరు ఉంది అని నిర్లక్ష్యం చేవద్దని, అప్పుడు ఓటేసిన వేయకున్నా ఇప్పుడు మళ్లీ కొత్తగా దరఖాస్తు చేసుకోవాలి, దీని ప్రకారమే త్వరలో జరిగే ఎన్నికల్లో ఓటు వేసే అవకాశాన్ని కల్పిస్తారని ఆయన చెప్పారు.

# డైట్ కళాశాలను పునరుద్ధరించాలి

### ఎడ్యుకేషన్ డైరక్టర్ కు కళాశాల అధ్యాపకుల వినతి

**మల్కాజిగిరి, అక్టోబర్ 5 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి నేరెడ్ మెట్ లోని హైదరాబాద్ జిల్లా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ ట్రైనింగ్ (డైట్) కళాశాలను పునరుద్ధరించాలని కళాశాల అధ్యాపకులు స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నరసింహారెడ్డి కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డైట్ సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.డైట్ కళాశాలలో ఉర్దూ, ఇంగ్లీష్, తెలుగు మీడియంలో జిల్లాస్థాయి లో ఉపాధ్యాయులు విద్యా సిబ్బందికి అవసరమైన శిక్షణ, సహాయాన్ని అందించే కీలకమైన సంస్థ డైట్ కళాశాల అని వివరించారు. డిప్లమా ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ కోర్సులో మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరంలో మొత్తం 300 సీట్లు ఉండగా మొదటి సంవత్సరంలో 150 సీట్లు ఉన్నాయి. ఉర్దూ మీడియంలో 50 సీట్లు ఇంగ్లీష్ మీడియంలో 50 తెలుగు మీడియంలో 50 సీట్లు ఉన్నాయి. ప్రధానంగా 50 శాతం పాత నగరం నుండి ముస్లిం మైనార్టీ విద్యార్థులను, 30 శాతం ఎస్సీ, ఎస్టీ వర్గాల నుండి ప్రవేశాలు పొందుతున్నారని చెప్పారు. ఇందులో భాగంగా 2024-25 విద్యా సంవత్సరానికి నేరేడ్ మెట్ లోని హైదరాబాద్ డైట్ లో మొదటి సంవత్సరం అడ్మిషన్లు జరిగేలా ఉన్నతాధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి డైట్ కళాశాలలో వెబ్ కౌన్సిలింగ్ అనుమతులు ఇచ్చి పునరుద్ధరించాలని కోరారు. తెలంగాణలోని ఇతర డైట్ లతోపాటు 2024-



25 సంవత్సరానికి వెబ్ కౌన్సిలింగ్ ప్రక్రియ ద్వారా డైట్ హైదరాబాదులో సీట్ల కేటాయింపు నిర్వహించి, బొల్లారంలోని కొత్త భవనంలో శిక్షణ ఇచ్చే విధంగా చర్యలు తీసుకొవాలని, నేరెడ్ మెట్ లోని హైదరాబాదు డైట్ కళాశాలను పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గెస్ట్ లెక్చరర్ అసోసియేషన్ అధ్యక్షులు రామ్ రెడ్డి, ఉపాధ్యక్షులు జహీరుద్దీన్, సెక్రటరీ కస్తూరి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్వో కార్యాలయంలో కలెక్టర్ తనిఖీలు

### సిబ్బంది హాజరు పట్టికను తీసుకెళ్లిన కలెక్టర్

### కలెక్టరేట్ కు వచ్చి వ్యక్తిగత వివరణ ఇవ్వాలని ఆదేశం

**కోరుకొండ, అక్టోబర్ 5 (నిఘా న్యూస్):** విధి నిర్వహణలో నిబద్ధత, జవాబుదారీ తనం కలిగి ఉండాలని, నిర్లక్ష్య వైఖరి వహించిన వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు. శనివారం మధ్యాహ్నం కోరుకొండ తహసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగుల వివరాలు, హాజరు పట్టిక ప్రకారం హాజరైన సిబ్బంది వివరాలు డ్యూటీ లో డిప్యూటి తహసీల్దార్ ఏ రజనీ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సమయంలో విధుల్లో ఉండాల్సిన సిబ్బంది ఎందుకు కార్యాలయంలో లేరని, వివరాలు తెలుసుకుని, హాజరు పట్టికను తన వెంట తీసుకుని వెళ్ళి, సంబంధిత సిబ్బంది కలెక్టరేట్ కు వొచ్చి వివరణ ఇవ్వాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు తహసిల్దార్ క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టడం కోసం పంపడం జరిగిందనీ, ఈ సమయంలో కార్యాలయ విధుల్లో ఉండాల్సిన సిబ్బంది బాధ్యత రాహిత్యంతో వ్యవహరించిన తీరు పై కలెక్టరు ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యాలయ ఉద్యోగులు విధి నిర్వహణలో ఖచ్చితంగా సమయ పాలన పాటించడం, సిబ్బంది కదలికలను



సంబంధిత రిజిస్టర్ లో నమోదు చేసి తదుపరి మాత్రమే ఆయా విధుల్లో హాజరు కావాలని పేర్కొన్నారు. విధి నిర్వహణలో నిలక్ష్యంగా వ్యవహరించిన సిబ్బంది నుంచి తగిన వివరణ తీసుకొని నివేదిక అందచేయాలని తహసిల్దార్ ని కలెక్టరు ఫోన్ ద్వారా ఆదేశించారు. ఎటువంటి అనుమతులు లేకుండా గైరాజరైన సిబ్బంది వివరాలను హాజరు పట్టిక లో కలెక్టర్ నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ లు ఆర్ కృష్ణ నాయక్, రాణి సుస్మిత, జిల్లా మైన్స్ జూవాలజి అధికారి డి.ఫణి భూషణ్ రెడ్డి పాల్గొన్నారు.

# దసరా ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే



**ఇల్లందు, అక్టోబర్ 5 (నిఘా న్యూస్):** దేశవ్యాప్తంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతు నవరాత్రులు ముగిసిన తర్వాత విశిష్టమైన పర్వదినం గా జరిగే దసరా కొన్ని రోజులు సమయం ఉన్నందున మైసూర్ ని తలపించే విధంగా ఇల్లందు పురపాలక సంఘం ఆధ్వర్యంలో దసరా వేడుకలు సింగరేణి గ్రౌండ్ నందు నిర్వహించుటకు స్థలాన్ని పరిశీలించిన ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అనంతరం వారు మాట్లాడుతూ దశాబ్దాలుగా జరుగుతున్న దసరా ఉత్సవాలను ఈ దఫా కూడా ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఉత్సవాలకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు మున్సిపల్ వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్ ఆలయ కమిటీ చైర్మన్ సదానందం కాంగ్రెస్ పార్టీ నాయకులు మడుగు సాంబమూర్తి బోళ్ళ సూర్యం బంకు శీను ఎర్ర ఈశ్వర్ పెద్దినేని హరినాథ్ కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన పాతపట్నం సీఐ



**శ్రీకాకుళం, అక్టోబరు 5 (నిఘా న్యూస్):** పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావుని పాతపట్నం నూతన సిఐ వానపల్లి రామారావు మర్యాదపూర్వకంగా కలిశారు. గతంలో ఇక్కడ పని చేసిన సిఐ నల్లి సాయి బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలోకి వానపల్లి రామారావు బాధ్యతలు చేపట్టిన తర్వాత ఎమ్మెల్యే మామిడి గోవిందరావుని శనివారం కలిశారు.పాతపట్నం సర్కిల్ పరిధిలోని పలు అంశాల గురించి ఎమ్మెల్యే చర్చించారు. శాంతి భద్రతల విషయంలో రాజీ పడదద్దని,ఇందులో పార్టీలు ఎక్కడా చూడాల్సిన పని లేదన్నారు.ఎవరైనా పార్టీ పేరు కాని,ఎమ్మెల్యే పేరు చెప్పి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే ఉపేక్షించవద్దన్నారు.సామాన్య ప్రజలకు న్యాయం జరగడమే తనకు ముఖ్యమని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు స్పష్టం చేశారు.

## కట్ట మైసమ్మ ఆలయంలో దేవి నవరాత్రి ఉత్సవాలు

**రామంతాపూర్, అక్టోబర్ 5 (నిఘా న్యూస్):** రామంతపూర్ ప్రధాన రహదారిపై గల శ్రీశ్రీశ్రీ కట్టమైసమ్మ దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఆలయ చైర్మన్ బండారి వెంకట్రావు ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఉత్సవాల్లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొంటున్నారు. దసరా శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా భాగంగా 3వ రోజు శ్రీ అన్నపూర్ణ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయానికి వచ్చే భక్తులకు సకల ఏర్పాటు చేసినట్లు ఆలయ చైర్మన్ తెలిపారు.



## కాయకల్పకు ఎంపికైన కింగ్ కోటి ఆసుపత్రి



**హైదరాబాద్, అక్టోబర్ 5 (నిఘా న్యూస్):** హైదరాబాద్ జిల్లా కింగ్ కోటి ఆసుపత్రి 2023, 24 సంవత్సరానికి గాను కాయకల్ప ప్రథమ స్థానానికి ఎంపికైనట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్, కంటి వైద్య నిపుణులు డాక్టర్ రాజేంద్రనాథ్ వెల్లడించారు. గతంలో సైతం రెండుసార్లు కింగ్ కోటి హైదరాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి కాయకల్ప కు ఎంపిక కావడం గర్వించదగ్గ విషయమని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ జిల్లా కింగ్ కోటి ఆసుపత్రికి కాయకల్ప బృందం సభ్యులు సందర్శించి వివిధ వైద్య విభాగాలను పరిశీలించారని తెలిపారు. అన్ని వైద్య విభాగాలలో నాణ్యత ప్రమాణాలతో కూడిన వైద్య సేవలు రోగులకు అందించడం జరుగుతుందనే విషయాన్ని కాయకల్ప బృందం సభ్యులు సంతృప్తి వ్యక్తం చేసి, ప్రభుత్వానికి నివేదికను సమర్పించడంతో కింగ్ కోటి హైదరాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి కాయకల్ప కు ఎంపిక కావడం జరిగిందని వివరించారు.

## క్రీడా పరికరాలు అందజేసిన గౌసుద్దీన్



**కారేపల్లి, అక్టోబర్ 5 (నిఘా న్యూస్):** కారేపల్లి మండల కేంద్రంలోని పలువురు యువకులకు శనివారం బిఆర్ఎస్ జిల్లా మైనార్టీ నాయకులు షేక్ గౌసుద్దీన్ పదివేల రూపాయల విలువైన క్రీడా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ,శారీరక ఆరోగ్యానికి దోహదం చేస్తాయని, అందుకే గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో క్రీడా సామాగ్రిని అందజేశానన్నారు. తమపై అభిమానంతో క్రీడా సామాగ్రి అందజేసిన షేక్ గౌసుద్దీన్ కు ఈ సందర్భంగా యువకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి. కలియుల్లా ఖాన్ చెవుల అనిల్ ఆదర్ల హరి కృష్ణ సద్దాం హుస్సేన్ ఆజాద్ సాంబ కాసు గాని ప్రసాద్ జూపల్లి రాము అబ్దుల్ వాలే బదీ సుమంతు తదితరులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ కు ఈ పంట ఈకేవైసీ తప్పనిసరి

### జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండర్కర్



**శ్రీకాకుళం, అక్టోబరు 5 (నిఘా న్యూస్):** శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలసలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండర్కర్ పర్యటించారు. ఖరీప్ కు ఈ-పంట నమోదు, ఈకేవైసీ కార్యక్రమాన్ని రైతులు విధిగా చేయించు కోవాలని, ఆరోగ్యవంతమైన, నాణ్యమైన పంటలను పండించే దిశగా వారిని వ్యవసాయ అధికారులు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సూచించారు. ఆమదాలవలస మండలం లోని తోటవాడ గ్రామంలో శనివారం ఖరీఫ్ వరి పంటకు ఈ-పంట నమోదు కార్యక్రమంలో భాగంగా నిర్దేశించిన సర్వే నంబర్లలోని వరిపంట పొలాలను సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ స్వపిల్ దినకర్ పరిశీలించారు.

## జలమండలి అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

### సమస్యలు పరిష్కరించండి, నిధుల కొరత ఉంటే చెప్పండి



**మల్లాపూర్, అక్టోబర్ 5 (నిఘా న్యూస్):** మల్లాపూర్ డివిజన్ వార్డ్ కార్యాలయంలో జలమండలి అధికారులు జనరల్ మేనేజర్ సంతోష్, మేనేజర్ వేణుగోపాల్ లతో శనివారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డివిజన్ పరిధిలో డ్రైనేజి వ్యవస్థ అధ్వానంగా ఉందన్నారు. డ్రైనేజి పైపులల్లో సిల్ట్ ఎప్పటికప్పుడు తొలగించాలని, వ్యవస్థ పాడైపోయిన చోట పైపులు వేయాలని సూచించారు. అవసరమైన నిధులు పైన అదికారులతో మాట్లాడుతానన్నారు. నిధుల కొరత ఉన్నట్లయితే జలమండలి ఎండితో మాట్లాడుతానని పేర్కొన్నారు.

## దివ్యాంగులకు నిత్యావసర సరుకులు

### కుమారుడి పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమం



**పటాన్ చెరు, అక్టోబర్ 5 (నిఘా న్యూస్):** తమ కుమారుడి పుట్టినరోజు సందర్భంగా తల్లిదండ్రులు దివ్యాంగులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. బీహెచ్ఈఎల్ ఓల్డ్ ఎంఐజికి చెందిన చంద్రశేఖర్ మాధురి దంపతులు తమ కుమారుడు చిరంజీవి కార్తికేయ మొదటి పుట్టిన రోజు సందర్భంగా పది మందికి ఒక నెలకు సరిపోయే 10 కిలోల బియ్యం, కందిపప్పు, నూనె, చెక్కర టీ పొడి, సబ్బులు, కొబ్బరి నూనె, తదితర నిత్యావసరాలతో పాటు ఒక్కొక్కరికి 500 చొప్పున నగదు అందజేశారు. కండర క్షీణిత వ్యాధి బాధితులకు తమ బాబు పుట్టిన రోజున సహాయం చేసే భాగ్యం కలగడం పట్ల కార్తీకేయ కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టియండిఎ రాష్ట్ర కార్యదర్శి రవికుమార్, సంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ సునీత, దళిత సైన్యం జాతీయ మహిళా అధ్యక్షురాలు పద్మాంజలి ముదిగొండ, వాలంటీర్లు సాయిలు, బాపూ వెంకన్న, సాజిత్, రమేష్, మణికంఠ పాల్గొన్నారు.

## కోయంబత్తూరుకు విమాన సర్వీసులు ప్రారంభించాలి

### కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుని కోరిన మాజీ మంత్రి గల్లా అరుణ కుమారి



**తిరుపతి, అక్టోబర్ 5 (నిఘా న్యూస్):** తిరుపతి సమీపంలోని అమర రాజా కంపెనీ నందు గల మాజీ మంత్రి గల్లా అరుణ కుమారి స్వగృహానికి మర్యాదపూర్వకంగా విచ్చేసిన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకి తిరుపతి నుంచి కోయంబత్తూర్ కి విమాన సర్వీసులు ప్రారంభించమని కోరారు. తిరుపతి నుంచి అనేకమంది భక్తులు వ్యాపారవేత్తలు కోయంబత్తూర్ కి వెళ్తూ ఉంటారు. వారందరికీ కూడా ఈ సదుపాయం ఉపయోగపడుతుంది, ప్రజా ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని ఈ సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. దానికి మంత్రి సానుకూలంగా స్పందించారు. అదేవిధంగా ఇటీవల విడుదలైన గల్లా అరుణ కుమారి స్వీయ చరిత్ర పుస్తకాన్ని మాజీ ఎంపీ గల్లా జయదేవ్ ద్వారా కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి కి అందించారు. వారు ఇరువురు కూడా 1000 రూపాయలు డబ్బులు వెచ్చించి పుస్తకాలను తీసుకున్నారు. అదేవిధంగా గల్లా అరుణ కుమారి పుస్తకాలు అమ్మడం ద్వారా వచ్చే మొత్తాన్ని పేద విద్యార్థుల చదువుల కోసం ఉపయోగిస్తున్నందుకు గాను వారు గల్లా అరుణ కుమారి ని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ గల్లా జయదేవ్, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, తెలుగుదేశం నాయకులు కోడూరు బాలసుబ్రమణ్యం, బడి సుధా యాదవ్, అమర రాజా కంపెనీ చీఫ్ ఆపరేషన్ ఆఫీసర్ సి.నరసింహ నాయుడు, పౌర విమానయాన అధికారులు, రెవెన్యూ అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



ఇల్లందు పట్టణ ప్రజా వైద్యశాలలో నూతన ల్యాబ్ ఓపెనింగ్ కార్యక్రమంలో పాల్గొని రిబ్బన్ కటింగ్ చేసిన ఏడో వార్డు కౌన్సిలర్ సామల మాధవి, తుమ్మలపల్లి ప్రసాద్. ఈ కార్యక్రమంలో డీసీఎం హెచ్ ఓ రవిబాబు డాక్టర్ హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.
*-ఇల్లందు, అక్టోబర్ 5 (నిఘా న్యూస్):*

# బొడ్రాయి పునర్నిర్మాణానికి వీలుగా కబ్జాలను తొలగించండి

## డిసి కి వినతిపత్రం సమర్పించిన అంబర్ పేట దేవస్థాన సేవాసమితి



**అంబర్ పేట, అక్టోబర్ 5 (నిఘా న్యూస్):** అంబర్ పేట గ్రామ నడిబొడ్డున ఉన్న బొడ్రాయి (పోతలింగన్న) దేవాలయాన్ని పునర్నిర్మించడానికి వీలుగా సమీపంలోని ఆక్రమణలను తొలగించాలని దేవస్థాన సేవాసమితి ప్రతినిధులు జిహెచ్ఎంసి సర్కిల్-16 ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బొడ్రాయి పునర్ నిర్మాణ కమిటీ కన్వీనర్ చింతల శ్రీనివాస్ ముదిరాజ్, అంబర్ పేట దేవస్థాన సేవా సమితి అధ్యక్షుడు శంకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బింది మల్లికార్జున్ గౌడ్, ప్రతినిధులు దడిగే జగన్ యాదవ్, పంజాల మహేందర్ గౌడ్, జల్లి శ్రీమంత్ గిరి, పి.రామ్మోహన్ లు శనివారం సర్కిల్-16 డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ మారుతి దివాకర్ ను కలిసి వినతి పత్రాన్నిసమర్పించారు. బొడ్రాయి (పోతలింగన్న) ఉన్న ప్రాంతం బహిరంగంగా ఉండాలని, బొడ్రాయిపైన సూర్యకిరణాలు, వర్షం కురువాలని శాస్త్ర ప్రకారంగా బొడ్రాయిని మరో చోట పునర్ ప్రతిష్టించాలని దేవస్థాన సేవాసమితి నిర్ణయించిందని తెలిపారు. దీనికిగాను ఇటీవల జరిగిన సమావేశంలో అంబర్ పేట ప్రధాన రహదారి అనుకొని ఉన్న ఇంటి నెంబర్ 2-2-400 పక్కన ఉన్న ఖాళీ స్థలం అనువైనదిగా ఉందని, అక్కడే బొడ్రాయిని పునర్ ప్రతిష్టించాలని తీర్మానించడం జరిగిందని వారు తెలిపారు. అయితే రోడ్డు విస్తరణలో భాగంగా సదరు ఇంటి స్థలాన్ని జిహెచ్ఎంసి పూర్తిగా స్వాధీనం చేసుకుని, యజమానులు నష్టపరిహారాన్ని చెల్లించడం జరిగిందని వారు గుర్తు చేశారు. అయినప్పటికీ సదరు ఇంటి యజమానులు నష్టపరిహారం తీసుకున్నప్పటికీ కొంత స్థలాన్ని ప్లాస్టిక్ కవర్లతో గుడిసెలు వేసి కబ్జా చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కబ్జాలను జిహెచ్ఎంసి వెంటనే తొలగించి బొడ్రాయి పునర్ నిర్మాణానికి సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# వికలాంగుడి కుటుంబానికి చేయూత

## బిఆర్ టియు రాష్ట్ర నాయకుడు రవిసింగ్



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 5 (నిఘా న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సూరారం రాజీవ్ గృహకల్ప లో 34వ బ్లాక్ లో నివాసముండే ఎం. శ్రీకాంత్ అనే వికలాంగుడి కుటుంబం చాలా కష్టంలో ఉందని తెలుసుకొని ఒక మానవతా దృక్పథంతో సోషల్ మీడియాలో చూసి ఆ కుటుంబానికి నెలకు సరిపడా నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకే కాకుండా పేద కుటుంబాలకు వికలాంగులకు చేయూతనిచ్చేందుకు నా వంతు నేను కృషి చేస్తానని అలాగే మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరు ఇలాంటి పేద కుటుంబాలను ఆదుకోవాలని నా వంతు నేను కృషి చేశానని, అలాగే ప్రతి ఒక్కరు మీ వంతు మీరు కృషి చేసి సహృదయంతో ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయి





## సిఐ అనుముల శ్రీనివాస్

**ఏటూరు నాగారం, అక్టోబర్ 5 (నిఘా న్యూస్):** ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల కేంద్రంలోని హై స్కూల్ గ్రౌండ్ లో హెూప్ స్వచ్ఛంద సంస్థ మంగపేట ఆధ్వర్యంలో శనివారం జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐ అనుముల శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ యువతలో క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని, క్రీడలతో స్నేహభావ సంబంధాలు బలపడతాయని తెలిపారు. అంతేకాకుండా హెూప్ స్వచ్ఛంద సంస్థ నిర్వహిస్తున్న ఈ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా పూర్తి అవడానికి క్రీడాకారులు పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు. హెూప్ స్వచ్ఛంద సంస్థ క్రీడలతో పాటు పేదప్రజలకు, వృద్ధులకు, మానసిక వికలాంగులకు ఉపయోగపడే విధంగా మరిన్ని కార్యక్రమాలు చేపట్టి నిర్వహించాలని సీఐ.శ్రీనివాస్ కోరారు. ఆయన వెంట ఏటూరు నాగారం ఎస్సై. తాజుద్దీన్, మంగపేట ఎస్సై. పివిఆర్ సూరి ఉన్నారు. ఈ జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్లో గెలుపొందిన టీములకు ప్రథమ బహుమతి 30 వేల రూపాయల నగదు, షీల్డ్, ద్వితీయ బహుమతి 15 వేలు, షీల్డ్, తృతీయ బహుమతి ఐదు వేలతో పాటు మరిన్ని బహుమతులు అందజేయడం జరుగుతుందని హెూప్ స్వచ్ఛందసేవ సంస్థ అధ్యక్షులు సయ్యద్ ఖలీద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ అధ్యక్షులు అయూబ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టమట రఘు, జిల్లా కో ఆప్షన్ సభ్యురాలు వాలియాబీ సలీం, హెూప్ ప్రధాన కార్యదర్శి ఫయాజ్, ఉపాధ్యక్షులు మినహాజ్, సభ్యులు ప్రశాంత్, రవితేజ, రియాజ్, అన్వార్, షార్, ఇర్ఫాన్, తరుణ్, షహీద్, సుమన్, ముస్తఫా తదితర క్రీడాకారులు పాల్గొన్నారు.

# రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



**వలిగొండ, అక్టోబర్ 5 (నిఘా న్యూస్):** భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి బీబీనగర్ మండలంలో ట్రైబల్ వెల్ఫేర్ నిధుల ధ్వార (నాలుగురోడ్లు) 9కోట్ల 80లక్షల రూపాయలతో బీటీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసారు. గొల్లగూడెం అనాజీపురం బీటీ రోడ్డుకు నీలంబావి వద్ద 2కోట్ల 10లక్షల నిధులతో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసారు. సూరెపల్లి చందుగానీతండా బీటీ రోడ్డుకు చందుగానీతండా వద్ద 3కోట్ల 15లక్షల నిధులతో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసారు. ముగ్దుంపల్లి రామునిగుండ్ల తండా రోడ్డుకు రామునిగుండ్ల తండా వద్ద 2కోట్ల 45లక్షల నిధులతో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసారు. చిన్నరావులపల్లి సీనాతండా బీటీ రోడ్డుకు సీనాతండా వద్ద 2కోట్ల 10లక్షల నిధులతో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసారు.

# సర్కిల్-6 రేషన్ డీలర్స్ కార్యవర్గం రద్దు

## త్వరలో ఎన్నికలు అధ్యక్ష పదవికి తీవ్ర పోటీ



**అంబర్ పేట, అక్టోబర్ 5 (నిఘా న్యూస్):** హైదరాబాద్ జిల్లా పౌరసరఫరాల శాఖ సర్కిల్-6(అంబర్ పేట) రేషన్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గం రద్దు కావడంతో, కొత్త వర్గం నియామకానికి ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. ఈ అసోసియేషన్ కు ప్రతి మూడేళ్లకోసారి ఎన్నికలు జరిగి కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకోవాల్సి ఉంది. ఇప్పటివరకు అసోసియేషన్ అధ్యక్షుడుగా కుమార్, ప్రధాన కార్యదర్శిగా బిఎస్ మహేందర్ లతో పాటు పూర్తిస్థాయి కార్యవర్గం కొనసాగింది. ఈ కమిటీ పదేళ్లపాటు కొనసాగింది. దీర్ఘకాలంగా కమిటీ కొనసాగడంతో కమిటీని రద్దుచేసి ఎన్నికలకు వెళ్లాలని అసోసియేషన్ తీర్మానించింది. రహస్య బ్యాలెట్ పద్ధతిన ఎన్నికలు నిర్వహించి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పూర్తి స్థాయి కార్యవర్గాన్ని ఎన్నుకోవాలని నిర్ణయించారు. ఈ క్రమంలో అసోసియేషన్ అధ్యక్ష పదవికి తీవ్ర పోటీ నెలకొంది. అసోసియేషన్ అధ్యక్షుడిగా కుమారే మరో మారు కొనసాగాలని కొందరు డీలర్లు అభిప్రాయపడుతుండగా, ఎన్నికలు నిర్వహించి కొత్త అధ్యక్షుడిని ఎన్నుకోవాలని మరికొందరు డీలర్లు అభిప్రాయపడుతున్నారు. గతంలో అసోసియేషన్ అధ్యక్షుడిగా పని చేసిన వారిని కాకుండా కొత్తవారిని ఎన్నికల బరిలో నిలిపి అధ్యక్ష పదవికి ఎన్నుకోవాలని మరికొందరు డీలర్లు డిమాండ్ చేస్తున్నారు. ఇదిలా ఉండగా గతంలో అధ్యక్షుడిగా పని చేసిన డీలర్ తిరిగి పోటీ చేయాలని ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. దీనిని నిరసిస్తూ మరి కొందరు అధ్యక్ష పదవికి పోటీ చేసి తమ సత్తా చాటాలని డీలర్ల మద్దతు కూడబెడుతున్నట్లు తెలిసింది. ఏదేమైనప్పటికీ అసోసియేషన్ అభివృద్ధికి, డీలర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేసిన వ్యక్తిని అధ్యక్షుడిగా ఎన్నుకోవాలని అభిప్రాయం సర్వత్ర వ్యక్తం అవుతుంది. ఆదివారం జరిగే సమావేశంలో అసోసియేషన్ ఎన్నికలపై నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది.

# వైభవంగా దేవి నవరాత్రి ఉత్సవాలు

## ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ వైస్ ఎంపీపీ



**దమ్మపేట, అక్టోబర్ 5 (నిఘా న్యూస్):** అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. దమ్మపేట మండల కేంద్రంలో శివశక్తి యూత్ ఆధ్వర్యంలో జరుగుతున్న దేవి శరన్నవరాత్రులు ఉత్సవాల్లో భాగంగా శనివారం అన్నపూర్ణాదేవి అలంకారంలో అమ్మవారు దర్శనం ఇస్తున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో దమ్మపేట మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు దంపతులు పాల్గొని పూజలు చేశారు.

# ఎంపీ బావమరిది నూకల మృతి

## కన్నీటి పర్యంతమైన రామ సహాయం



**మరిపెడ, అక్టోబర్ 5 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నూకల నరేష్ రెడ్డి మృతదేహాన్ని చూసి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి కన్నీటి పర్యంతం అయ్యారు. స్వయానా బావమరిది కావడంతో ఆయన మృతిని తట్టుకోలేక పోయారు. శనివారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం పురుషోత్తమాయగూడెంలో నరేష్ రెడ్డి మృతదేహానికి ఎంపీ నివాళులు అర్పించారు. ఆర్ఆర్ఆర్ తో పాటు మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ బాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ తదితరులు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. నరేష్ రెడ్డి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవున్ని ప్రార్థించారు.

# ఇంకా పరారీ లోనే రాగి వీరాచారి



**హైదరాబాద్, అక్టోబర్ 5 (నిఘా న్యూస్):** రెండోసారి బెయిల్ నిరాకరణ గోల్కొండ క్రాస్ రోడ్ లోని ప్రతిష్టాత్మక హెబ్రోన్ చర్చ్ లో ఆగస్టు 31వ తేదీన ఓ వ్యక్తిని బంధించి కర్రలు ఇనుప రాడ్డులతో దాడి చేసిన ఘటనలో బాధిత వ్యక్తి ఫిర్యాదు మేరకు వీరాచారిపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు అరెస్టు చేయకుండా ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును రాగి వీరాచారి ఆశ్రయించారు. అయితే రాగి వీరాచారి పై 34 కేసులు నమోదయి ఉన్నాయని, అతనికి బెయిల్ ఇవ్వొద్దని చేసిన విజ్ఞప్తి మేరకు మొదటిసారి హైకోర్టు బెయిల్ నిరాకరించింది. అయితే రెండవసారి రాగి వీరాచారి అతని ప్రధాన అనుచరుడు బబ్బీ అలియాస్ ఎం. ప్రదీప్ కుమార్ తో కలిసి బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోగా రెండోసారి కూడా కోర్టు బెయిల్ నిరాకరించిందని ఏలీయా జయరాజు, యు. జయ ప్రకాష్ మరియు ఎం.ఫ్.క్రిస్టోఫర్ తెలిపారు. గత నెల రోజులుగా రాగి వీరాచారి అజ్ఞాతం లోనే ఉంటున్నారని అయితే ఇతర దేశాలకు పారిపోకుండా రాగి వీరాచారి పాస్పోర్ట్ ని ప్రభుత్వం జప్తు చేసుకోవాల్సిందిగా జేమ్స్ (జిమ్మీ ) కోరారు.

# పిడిఎస్ యు అర్థ శతాబ్ద ఉత్సవాలను విజయవంతం చేయాలి

## విప్లవ విద్యార్థి సంఘాల ఐక్యతకు నాంది పలకాలి



**సింగరేణి, అక్టోబర్ 05 (నిఘా న్యూస్):** అక్టోబర్ 21న ఖమ్మం నగరంలో జరిగే పి డి ఎస్ యు 50 సంవత్సరాల అర్ధ శతాబ్దోత్సవ సభను జయప్రదం చేయాలనీ కారేపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ పి డి ఎస్ యు జిల్లా నాయకురాలు జానకి, ఖమ్మం జిల్లా అధ్యక్షులు క్రాంతి పాల్గొని మాట్లాడుతూ 50 ఏళ్ల విప్లవ ప్రస్థానంలో విద్యార్థుల పక్షాన నిలబడి విద్యార్థుల విద్యా హక్కుల కోసం వీరోచితంగా పోరాడిందని, దున్నేవారికే భూమి నినాదంతో మన దేశంలో జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం, నక్సల్బరి, శ్రీకాకుళం, గోదావరిలోయ పోరాటాలతో ప్రభావితమైన ఉస్మానియా విద్యార్థులు కామ్రేడ్ జార్జి రెడ్డి నాయకత్వంలో ఏర్పరిచారు. అప్పటివరకు ఉస్మానియాకే పరిమితమైన జార్జిరెడ్డి విరమరణంతో 1974లో కామ్రేడ్ జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ నేతృత్వంలో ఏర్పడిందని, 1974 అక్టోబర్ 12,13 మొదటి రాష్ట్ర మహాసభ హైదరాబాద్ లో జరుపుకుంది. సరిగ్గా 2024 అక్టోబర్ నాటికి 50 ఏళ్లు నిండుతున్నాయని వారు అన్నారు. దేశానికి అధికార మార్పిడి జరిగి 75 సంవత్సరాలు కావస్తున్నా ఇంతవరకు పేదవారికి విద్య వైద్యం ఉపాధి దొరకడం లేదని అన్ని రంగాలలో అసమానతలు పెరుగుతున్నాయని పాలకులు మారుతున్న వారి స్వభావం వారి విధానాలు మారడం లేదని ముఖ్యంగా బీజేపీ గత 10 ఏండ్లుగా పచ్చి మతోన్మాద కార్పొరేట్ విధానాలను అవలంబించిందని, దేశ భవిష్యత్తును కార్పొరేట్ వ్యవస్థల చేతుల్లో పెట్టి విద్యను ప్రైవేటీకరణ కార్పొరేట్ కర్ణులకు నిచ్చేన వేసిందని వారు అన్నారు. ధ్వంసమవుతున్న ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకునేందుకు, కార్పొరేట్ ప్రైవేట్ శక్తులకు వ్యతిరేకంగా పోరాడాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానం 2020 ను వ్యతిరేకించాలని, అందరికీ సమానమైన శాస్త్రీయమైన విద్య కోసం పోరాడాలని వారు అన్నారు. పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని , అమరవీరుల ఆశయాలను ఎత్తి పడుతూ సంస్థ ఆవిర్భవించి 50 ఏళ్లు నిండిన సందర్భంగా 2024 అక్టోబర్ 21న ఖమ్మం నగరంలో జరగబోయేఅర్థ శతాబ్ద ఉత్సవ సభను జయప్రదం చేయాలని,పూర్వ నాయకులు, మేధావులు అధిక సంఖ్యలో హాజరై సభను జయప్రదం చేయాలని వారు అన్నారు. అలాగే ఈ సభ ద్వారా భవిష్యత్తులో విప్లవ విద్యార్థి సంస్థలు ఐక్యతకు నాంది పడపోతున్నాయని వారు అన్నారు. అక్టోబర్ 21 ఖమ్మంలో జరగబోయే సభను అక్టోబర్ 24నఉస్మానియా యూనివర్సిటీలో జరగబోయే 50 సంవత్సరాల సభను జయప్రదం చేయాలని వారు విద్యార్థులకు మేధావులకు పూర్వ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా నాయకులు రాహుల్, మండల నాయకులు ప్రశాంత్ సంపత్, రోహిత్, వాణి ,సంగీత, కళ్యాణి తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# అన్నపూర్ణ దేవికి ప్రత్యేక పూజలు



**కాప్రా, అక్టోబర్ 5 (నిఘా న్యూస్):** దసరా ఉత్సవాల సందర్భంగా దేవి నవరాత్రి వేడుకలు వాడ వాడల ఘనంగా జరుగుతున్నాయి. అందులో బాగంగా చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ నాగార్జున కాలనీ మహాగౌరి యూత్ అసోసియేషన్ సభ్యుల వేడుకలు నిర్వహిస్తున్నారు. శనివారం అమ్మవారిని అన్నపూర్ణాదేవి అలంకరణలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భవాని మాల వేసుకున్న వారితో పాటు, వందలాది మంది భక్తులు అన్నప్రసాద వితరణ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహా గౌరి యూత్ అసోసియేషన్ సభ్యులు ఎస్ రేవంత్ రెడ్డి, సిహెచ్ మాదేష్, ఎం.జస్వంత్, జి విక్రమ్, ఎం.కార్తీక్, ఎస్ సాయికిరణ్, వి.అంజన్, వి.సాయి, కే.సాయి, టి.ప్రవీణ్ రెడ్డి, వెంకటేష్, కె.సంతోష్, ఎస్.మల్లారెడ్డి, ఎస్ నరసింహారెడ్డి, బి.శ్రీనివాస్, కే.రామ్మూర్తి చారి, ఎం.బాబు నాగ శ్రీనివాస్, డి.శశి వత్సల్, రాందాస్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ కేంద్ర మంత్రి వెంకటస్వామి జయంతి వేడుకలు



**అబ్దుల్లాపూర్ మెట్, అక్టోబర్ 5 (నిఘా న్యూస్):** మాజి కేంద్ర మంత్రి జి. వెంకటస్వామి జయంతి సందర్భంగా శనివారం పెద్దఅంబర్ పేట్ పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ పండుగలు జయశ్రీ రాజు అధ్యక్షతన వారి చిత్రపటానికి పూలమాలవేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎస్.రవీందర్ రెడ్డి కౌన్సిలర్ లు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పశువుల్లో గర్భకోశ వ్యాధులపై అవగాహన



**మద్రిపాడు, అక్టోబర్ 5 (నిఘా న్యూస్):** మద్రిపాడు మండల కేంద్రం ప్రాంతీయ పశు వైద్యాశాల నందు పశువుల్లో గర్భకోశ వ్యాధుల పట్ల రైతులకు అవగాహనా కార్యక్రమంను డాక్టర్ శ్రీనివాసరావు ప్రారంభించారు. పశువుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు పశు వైద్యులను సంప్రదించాలని పశుసంవర్ధక శాఖ డి డి శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలలో పశు గణాభివృద్ధి, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగా రాష్ట్రీయ గోకుల్ మిషన్ సౌజన్యంతో ఉచిత పశు గర్భకోశ చికిత్స కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. పశువుల్లో ఎదకు రాని, తిరగ కట్టే పశువులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.గేదెలకు మేకలకు గొర్రెలకు, కుక్కలకు గొంతు వాపు నివారణ టీకాలు వేయడం, దూడలకు నట్టల నివారణ మందులు తాపడం, పశువులకు గాలికుంట వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ఖరీదైన విలువగల వ్యాధి నివారణ టీకాలు పంపిణీ చేస్తుందని, రైతులు వాటిని వినియోగించుకోవాలన్నారు. పాడి రైతులకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు ఆరికట్ల జనార్దన్ నాయుడు మండల మాజీ టీడీపీ అధ్యక్షులు శాఖమూరి నారాయణ, డాక్టర్ నరేష్, డాక్టర్ ప్రసాద్ మరియు పశుసంవర్ధక శాఖ సిబ్బంది, పాడి రైతులు పాల్గొన్నారు.

# పురుగుల మందుతాగి యువకుడి మృతి



**తూప్రాన్, అక్టోబర్ 5 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని వెంకటయ్ పల్లి గ్రామంలో కిష్టారం ఎల్లేష్ వయసు 36 సంవత్సరాలు వృత్తి కూలి పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఇది ఇలా ఉండగా ఇతనికి 13 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు, కుటుంబ కలహాలతో తన భార్య తల్లిగారింటికి వెళ్లడంతో పెద్దమనుషులను తన భార్య వద్దకు పంపి తోలుకొని రమ్మని చెప్పగా వెళ్లిన పెద్ద మనుషులను భార్య రానని తిరస్కరించడంతో మనస్థాపానికి గురై పురుగు మందులు సేవించి చనిపోవడం జరిగింది. తన సహెూదరుడు కిష్టారం శేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# విపక్షాలపై.. విమర్శలతోనే కాలం గడుపుతున్న కాంగ్రెస్

### తెలంగాణ ప్రజా ఫ్రంట్
### ఆవిర్భావ సదస్సును జయప్రదం చేయండి

**వలిగొండ, అక్టోబర్ 5 (నిఘా న్యూస్):** వలిగొండ మండల కేంద్రంలో సదస్సు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరిస్తూ జిల్లా కో,కన్వీనర్ కావాలి యాదయ్య. మండల కన్వీనర్ రాపోలు పవన్ కుమార్ మాట్లాడుతూ ప్రజా ఉద్యమం ద్వారానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించికోగలమని నమ్మే వ్యక్తులు శక్తుల ద్వారానే వేలాది మంది ఉద్యమకారుల సమక్షంలో ఏర్పడింది. మొట్టమొదటి అధ్యక్షులుగా ప్రజా గాయకుడు గద్దర్ తెలంగాణ రాష్ట్ర సాధన తెలంగాణ వనరుల సంరక్షణ ప్రజా ఫ్రంట్ ముఖ్య ఆశయంగా ప్రారంభమైంది. పార్లమెంటులో తెలంగాణ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింప చేయటానికి కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి చేయడం ప్రధాన లక్ష్యంగా తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఆనాడు పనిచేసింది. ప్రజా ఉద్యమాల ద్వారానే రాష్ట్ర సాధన సాధ్యమవుతుందని ఫ్రంట్ విస్తృత ప్రచారం చేసింది. ఈ ఫ్రంట్ కు గద్దర్ తర్వాత ఆకుల భూమయ్య, మద్దిలేటి అధ్యక్షులుగా పనిచేసి అమరులైనారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి దానిని ప్రజాస్వామికరించే క్రమంలో ఈ ముగ్గురు అధ్యక్షులు విశేష కృషి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రెండోసారి అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రజా ఫ్రంట్ మీద తీవ్ర నిర్బంధాన్ని అమలు చేశాడు. ప్రజాస్వామ్యం తెలంగాణ గురించి మాట్లాడినందుకు ప్రజా ఫ్రంట్ కార్యకర్తలను నాయకులను అరెస్టు చేసి జైల్లో నిర్బంధించాడు తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రముఖ పాత్ర వహించిన టీపీఎఫ్ ఉనికి లేకుండా చేయాలని కెసిఆర్ ప్రభుత్వం భావించింది ప్రజా సమస్యల మీద ప్రశ్నించే గొంతులు లేకుండా చేయాలని కెసిఆర్ అనుకున్నాడు కానీ టీపీఎఫ్ కార్యకర్తలు గుండెనిబ్బరంతో ఆ నిర్బంధాన్ని ఎదుర్కొన్నారు. టీపీఎఫ్ ను తిరిగి నిలబెట్టడానికి కృషి చేశారు వేలాదిమంది కార్యకర్తలను నాయకులను సమీకరించి నిర్బంధానికి వ్యతిరేకంగా పనిచేశారు. తీవ్రమైన ప్రజా వ్యతిరేకతతో కెసిఆర్ ప్రభుత్వం కొట్టుక పోయింది ప్రజాస్వామ్యాన్ని కాదని నియంతృత్వాన్ని అమలు చేస్తే ప్రజలు సహించరని సంకేతాన్ని




పాలకులకు పంపారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 9 నెలలు గడిచింది ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ తొమ్మిది నెలల కాలంలో చేసింది ఏమీ లేదని ప్రజలు గ్రహిస్తున్నారు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన తప్పులను ఎత్తిచూపడానికే సమయాన్ని వృధా చేశారు. రైతులకు రుణమాఫీని పూర్తిగా చేయలేక పోయారు రైతుబంధు ఇప్పటికీ ఇవ్వలేదు గత పదివేల కాలంలో విధ్వంసానికి గురైన విద్యారంగం గురించి నేటికీ సమీక్ష జరపలేదు నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి తొక్క నియమకాన్ని కూడా చేపట్టలేదు గత ప్రభుత్వం ఎంపిక చేసిన గురుకుల సంస్థల ఉద్యోగులకు ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాలు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడం ఏడో గ్యారంటీగా చెప్పిన సర్కార్ దానిని గాలికి వదిలేసింది. తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేకుండా పరిపాలిస్తుందని చెప్పడానికి ఎక్కువ కాలం పట్టలేదు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు కోసం ప్రభుత్వం చిత్తశుద్ధిగా పనిచేయాలని డిమాండ్ చేస్తూ ప్రజలందరూ ప్రజా ఫంటుతో చేతులు కలిపి, సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఈ సదస్సులో రాష్ట్ర కన్వీనర్ నాగభూషణం. ప్రొఫెసర్ జి.హరగోపాల్. ప్రొఫెసర్ కాశీం. పౌర హక్కుల సంఘం అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్ లు ప్రసంగిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోళ్ళ స్వామి, సలిగం జి.బిక్షపతి, పల్లెర్ల లక్ష్మయ్య, మలుగ బీరప్ప, తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ భవన్ లో జరిగిన జరిగిన బతుకమ్మ వేడుకలలో మల్కాజిగిరి సర్కిల్ నేరేడ్మెట్ డివిజన్ కార్పొరేటర్ కొత్తపల్లి మీనా, కార్పొరేటర్ సునీత యాదవ్ పాల్గొన్నారు.
*-మల్కాజిగిరి, అక్టోబర్ 5 (నిఘా న్యూస్):*

## మార్కెట్ నిర్మాణ పనులు పున:ప్రారంభం



**ఖమ్మం, అక్టోబర్ 5 (నిఘా న్యూస్):** మద్దులపల్లి మార్కెట్ నిర్మాణ పనులు పున:ప్రారంభం అయ్యాయి. ఆ పనులను కొబ్బరికాయ కొట్టి మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శనివారం పునః ప్రారంభించారు. అనంతరం పెండింగ్ పనులను పరిశీలించి వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత బాధ్యులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కల్లెం వెంకట్ రెడ్డి, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథబాబు, డైరెక్టర్ పంతులు నాయక్, మద్ది మల్లారెడ్డి, మౌలానా, మద్ది కిశోర్ రెడ్డి, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, కె.వి.చారి, తమ్మినేని నవీన్,అంబటి సుబ్బారావు, నల్లపునేని కౌశిక్, గురునారాయణ, అంజయ్య,బాణోతు కిశోర్ నాయక్, ఆరెంపుల రామయ్య,బాణోతు హరి, వెంకట నారాయణ, గుడిచుట్టు వెంకన్న తదితరులున్నారు. తదనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన ప్లెక్స్ దుకాణాన్ని ప్రారంభించారు. ఖమ్మం నగరంలోని వైరా రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన జివి మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి

### గోకవరం ఎస్ఐ పవన్ కుమార్



**గోకవరం అయిదు, అక్టోబర్ 5 (నిఘా న్యూస్):** ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ను తప్పనిసరి వినియోగించాలని గోకవరం ఎస్సై పవన్ కుమార్ అన్నారు. స్థానిక దేవిచౌక్ సెంటర్, తంటికొండ రోడ్డు లో ఎస్సై తన సిబ్బందితో శనివారం సాయంత్రం విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం జరుగుతున్న ప్రమాదాల దృశ్య ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ను తప్పనిసరి ధరించాలని సూచించారు. వాహనదారులు అందరూ లైసెన్స్, అని పత్రాలు కలిగి ఉండాలని అన్నారు. హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న పలువురి వాహనదారులకు, లైసెన్స్ సరైన పత్రాలు లేని వారికి జరిమాణాలు విధించారు. పలువురి వాహనదారులకు హెల్మెట్, ఉపయోగాలు గురించి అవగాహన కల్పించారు. హెల్మెట్ లేని ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ను కొనుగోలు చేసుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు తమకు సహకరించాలని కోరారు. ఈ తనిఖీ లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నపూర్ణ దేవికి పిండి వంటలు నైవేద్యం



**గోకవరం, అక్టోబర్ 5 (నిఘా న్యూస్):** శ్రీ వీరభద్రుని గద్దె కనకదుర్గ అమ్మవారి ఆలయంలో దసరా నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. మూడవ రోజు అమ్మవారి అన్నపూర్ణాదేవి అలంకారం కావడంతో శ్రీ వాసవి ఆర్యవైశ్య మహిళా సంఘ సభ్యులు గ్రామస్తుల సహకారంతో 108 రకాల పిండి వంటలు అమ్మవారికి మహా నైవేద్యంగా సమర్పించారు. ఆలయ అర్చకులు కుమారు శర్మ అమ్మవారి 108 రకాల పిండి వంటలు పూజల నిర్వహించి నైవేద్యం పెట్టారు. ముందుగా ఆలయంలో ప్రదక్షిణాలు చేసి జై దుర్గా జయ దుర్గా జయ దుర్గ భవాని మాతాకు జై అంటూ అమ్మవారి సన్నిధిలో ప్రసాదాలు ఏర్పాటు చేసి అమ్మవారి పారాయణం నిర్వహించారు. అనంతరం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు.

### చేనేతకు చేయూత నివ్వండి

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలి

**కడప, అక్టోబర్ 5 (నిఘా న్యూస్):** చేనేత కార్మికులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని కడప జిల్లా చేనేత జౌళి శాఖ అధికారి పిచ్చేశ్వరావు కి శనివారం ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ చేనేత రాష్ట్ర అధ్యక్షులు ఓర్సు వీర భాస్కర్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ చేనేత రాష్ట్ర అధ్యక్షులు ఓర్సు వీర భాస్కర్ మాట్లాడుతూ 45 సంవత్సరాలు పైబడిన నేతన్నలకు చేనేత పించాన్లు, వర్క్ షెడ్యుల్ , క్లస్టర్ లు అమలు చేయాలని కోరారు. రాయలసీమ వ్యాప్తంగా చేనేత రంగపైన పూర్తిగా నమ్ముకొని ఉన్నాము కావునా చేనేత కార్మికులు నేతన్నలను సంక్షేమ పథకాలు అమలు చేసి మన రాష్ట్రం లోని వ్యవసాయం రంగం తరువాత చేనేత రంగంలో పెద్ద సంఖ్యలో చేనేత కార్మికులు ఉన్నారు, కావునా ఈ మధ్య కాలంలోని నేతన్నలు ఆత్మహత్యలు



చేసుకున్న వారి కుటుంబాలకు 10 లక్షలు రూపాయిలు ఆర్థికంగా సహాయం స్కీమ్ అమలు చేసి, 300 యునిట్లు కరెంటు ఉచితం స్కీమ్ అమలు చేసి చేనేత కార్మికులకు చేనేత గుర్తింపు కార్డులు,లక్షా 50 వేల రూపాయిలు, 3సెంట్లు స్థలం కేటాయించి వర్క్ షెడ్యుల్ ఇల్లు నిర్మించి పథకం అమలు చేసి చేనేత కార్మికులకు 45 సంవత్సరాలు పైన ఉన్న కార్మికులకు పింఛన్లు అమలు చేసి ఐసి ఐసి ఐ హెల్త్ స్కీము అమలు చేసి 50 వేలు రూపాయిలు నుంచి 10 లక్షల రుపాయలు వరకు ఎటువంటి జమానత్ లేకుండా ప్రధాన మంత్రి ముద్ర రూణాలు మంజురు చేసి బయటికి వలసలు పోకుండా నేతన్నలకు పని కల్పించాలని ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ చేనేత రాష్ట్ర అధ్యక్షులు ఓర్సు వీర భాస్కర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి చిన్నా ఆంజినేయులు. సి.హరి. చౌడం పుల్లయ్య, సి.మహేష్. కె.మంజునాథ, ప్రభు, తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



### లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు, అక్టోబర్ 5 (నిఘా న్యూస్):** కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా మంజూరైన చెక్కులను శనివారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. రామచంద్రాపురం రెవెన్యూ పరిధిలోని వివిధ వార్డులు, డివిజన్లకు చెందిన 49 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులు మంజూరయ్యాయి. 49 లక్షల రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. నిరుపేద ఆడపిల్లల పెళ్లి భారం కాకూడదన్న సమన్నత లక్ష్యంతో పథకాన్ని అందిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సింధు ఆదర్శ్ రెడ్డి, పుష్ప నగేష్, తెల్లాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, కౌన్సిలర్లు, తహసిల్దార్ సంగ్రామ్, తదితరులు పాల్గొన్నారు. మహంకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు పటాన్ చెరు డివిజన్ పరిధిలో ఉన్న శ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయాన్ని శనివారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మనోహర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు సపాన దేవ్, ప్రకాష్ రావు, మాణిక్ ప్రభు, తదితరులు పాల్గొన్నారు.

# నగరం పరిశుభ్రత తోనే మనం ఆరోగ్యంగా ఉంటాం

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మం, అక్టోబర్ 5 (నిఘా న్యూస్):** ఖమ్మం పరిశుభ్రంగా ఉంటేనే మనమంతా ఆరోగ్యంగా ఉంటామని, ఇది ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం రాపర్తి నగర్ 58వ డివిజన్ లో టీయూఎఫ్ఐడీసీ నిధులు రూ. కోటి 10 లక్షలతో చేపట్టిన స్టార్మ్ వాటర్ డ్రైన్, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 58వ డివిజన్ పెద్దదని కొత్త కాలనీలు ఇంటి నిర్మాణాలు చేపడుతున్నందున అవసరమైన రోడ్లు, డ్రైన్ కల్పించడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. దొరైకాలనీలో మౌలిక వసతుల కల్పన కోసం కోటి రూపాయలు మంజూరు చేస్తున్నామని ప్రకటించారు. నగరంలోని ఖాళీ స్థలాల యజమానులతో మాట్లాడి భూమి లెవెలింగ్ చేసి నీరు నిల్వకుండా చూడాలని కోరారు. నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ అభివృద్ధికి మారుపేరు తుమ్మల అని, ఖమ్మంలో ఎక్కడ ఏం చేయాలో సంపూర్ణ అవగాహన ఉన్న నాయకులని అన్నారు. ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ రూ.100 కోట్ల అభివృద్ధి నిధుల్లో 58వ డివిజన్ పనులకు రూ.కోటి 10 లక్షలు మంజూరు అయ్యాయని, వర్క్ ఆర్డర్ ఇచ్చామని, రెండు రోజుల్లో పనులు ప్రారంభిస్తామని, 2 నెలల్లో పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దోరేపల్లి శ్వేత, కమర్తపు మురళి,ఖమ్మం అర్బన్ మండల తహశీల్దార్ సీహెచ్.స్వామి, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవ వేదన

- ప్రైవేటు ఆసుపత్రిలో చూపించుకోండని ఉచిత సలహా
- పరిస్థితులను చక్కదిద్దాలని విజ్ఞప్తి
- నిర్లక్ష్యంగా వ్యవహరించిన డాక్టర్లపై చర్యలకు విజ్ఞప్తి

**వేములవాడ, ఆక్టోబర్ 5 (నిఘా న్యూస్):** డెలివరీ కోసం శనివారం వేములవాడ ఏరియా హాస్పిటల్ కు వచ్చిన మహిళలు 3-4 గంటలుగా ప్రసవ వేదనతో అలమటించినా వైద్య సిబ్బంది కానీ,వైద్యులు కానీ పట్టించుకోవడం లేదని ఆరోపణలు ఉన్నాయి. సదరు బాధితురాలి బంధువులు ప్రధాన వైద్యాధికారికి చెప్పినప్పటికీ, నొప్పులు వస్తాయి ఓర్చుకోవాలని మాట్లాడుతున్నారని,డెలివరీ చేసే డ్యూటీ డాక్టర్ ఆపరేషన్ థియేటర్లో ఉందని కాలయాపన చేయడం దురదృష్టకరమని వారు పేర్కొన్నారు. డెలివరికి వచ్చిన వారిని పట్టించుకొనేవారే లేరని,పైగా బీపీ ఎక్కువ,తక్కువ ఉన్న వారిని ప్రయివేటు హాస్పిటల్ లేదా సిరిసిల్ల,కరీంనగర్ హాస్పిటల్ కు తీసుకువెళ్లాలని ఉచిత సలహాలు ఇస్తున్నారు. కోట్లాది రూపాయలు పెట్టి నిర్మాణం చేసిన హాస్పిటల్లో ఇలా నిర్లక్ష్యంతో పాటు,ఇతర




ప్రాంతాల హాస్పిటళ్లకు వెళ్ళమని సూచించడం ఏంటని సీపీఐ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి కడారి రాములు అన్నారు. ఇలాంటి నిర్లక్ష్యం వహించే వైద్యులు జీతాలు తీసుకునేది ప్రజల డబ్బులే అని విషయాన్ని గుర్తుంచుకోవాలని కడారి రాములు గుర్తు చేశారు. నిర్లక్ష్యం వహించే వైద్యులపైన చర్యలు తీసుకొని నాణ్యమైన వైద్యం అందేలా చూడాలని వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కంటోన్మెంట్ నియోజక వర్గం సెంట్రల్ బట్రీ లోని స్వయంభు వెంకటేశ్వర పెరుమాళ్ దేవాలయంలో జరిగిన పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా అమ్మవారిని ప్రార్థించినట్టు తెలిపారు.
*-సికింద్రాబాద్, అక్టోబర్ 5 (నిఘా న్యూస్):*

## ఘనంగా బతుకమ్మ సంబరాలు



**మేడ్చల్, అక్టోబర్ 5 (నిఘా న్యూస్):** మేడ్చల్ మునిసిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ మర్రి దీపిక నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్ పర్సన్ సిబ్బందితో కలిసి బతుకమ్మ ఆడడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచేది బతుకమ్మ పండుగ,తెలంగాణ ఆడపడుచులు అంతా సంబరంగా జరుపుకునే వేడుక అని అన్నారు. బంధాలను, అనుబంధాలను గుర్తు చేస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ, తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పే పండుగ బతుకమ్మ పండుగ అని కొనియాడారు. పూలతో బతుకమ్మను పేర్చి పూజించే సంప్రదాయం తెలంగాణలో మాత్రమే ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ సిబ్బంది, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## గౌరెల్లి దేవాలయ కమిటీ ఎన్నిక

### చైర్మన్ గా నెల్లూరి రాజు, వైస్ చైర్మన్ గా చెంచల శ్రీనివాస్



**అబ్దుల్లాపూర్ మెట్, అక్టోబర్ 5 (నిఘా న్యూస్):** గౌరెల్లి గ్రామంలో శ్రీ స్వయంభూ స్వర్ణగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయ నూతన కమిటీ ఏర్పాటైంది. ఆలయ చైర్మన్ గా నెల్లూరి రాజు, వైస్ చైర్మన్ గా చెంచల శ్రీనివాస్ డైరెక్టర్ లు గా గ్యార దివ్య దాస్, నిరుడి రాజు, చెట్టిగారి రాజేష్ ఎక్స్ అఫీషియో మెంబర్ గా గోవర్ధనం నవీన్ కుమార్ ఎన్నికయ్యారు. ఎండోమెంట్ ఆఫీసర్ ప్రణీత్ నూతన చైర్మన్ వైస్ చైర్మన్ కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మహిళా సంఘాల నాయకురాళ్ళు, యువజన సంఘాల నాయకులు, యువకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



తాండూరు పట్టణ కేంద్రంలోని డాక్టర్ జయప్రసాద్ తండ్రి పరంధాములు స్వర్గస్తుల య్యారు. దీంతో నియోజక వర్గంలోని డాక్టర్లు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు స్వర్గస్తులైన పరంధా ములు అంత్యక్రి యల్లో పాల్గొని, డాక్టర్ జయప్రసాద్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

*-తాండూరు, అక్టోబర్ 5 (నిఘా న్యూస్):*

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు



**వరంగల్, అక్టోబర్ 5 (నిఘా న్యూస్):** ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ప్రభుత్వ వృత్తి విద్య జూనియర్ కళాశాల,హనుమకొండ,జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలను కళాశాల ప్రాంగణంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినులు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి తెలంగాణ సాంప్రదాయం ఉట్టిపడేలా పాటలు పాడుతూ ఆటపాటలతో బతుకమ్మ పండుగ సంబరాలను ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ రాజశేఖర్ రెడ్డి, మహిళా అధ్యాపకులు ఏ.జ్యోతి, నీరజాదేవి,కె.రేణుక, సిహెచ్. నాగ పరమేశ్వరి, శైలజ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రేణికుంట్ల. ప్రవీణ్ కుమార్, డాక్టర్ సవ్వాసి శ్రీనివాస్, అధ్యాపక అద్యాపకేతర బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డి అర్ డి ఏ అధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు

### కోలాటం ఆడిన జిల్లా కలెక్టర్



**సంగారెడ్డి, అక్టోబర్ 5 (నిఘా న్యూస్):** సామాజిక ఐక్యతకు బతుకమ్మ పండుగ ప్రతీక నిలుస్తుందని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. శనివారం పాత డి అర్ డి ఏ కార్యాలయంలో బతుకమ్మ సంబరాల్లో ప్రత్యేక పూజలు చేశారు.డి అర్ డి ఏ ఉద్యోగులతో కలసి ఆట పాటలతో కోలాటం అడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ప్రాధాన్యతను ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ.పిడి జ్యోతి, ఏపీఓలు, జిల్లా మహిళా శక్తి సంఘ సభ్యులు, వివిధ మండలాల మహిళలు పాల్గొన్నారు.

## పోలీసు గ్రౌండులో బతుకమ్మ వేడుకలు

### ముఖ్యఅతిథిగా హాజరైన సిపి.సివి.ఆనంద్ దంపతులు



**హైదరాబాద్, అక్టోబర్ 5 (నిఘా న్యూస్):** హైదరాబాద్ సిటీ పోలీస్ ఆధ్వర్యంలో సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ పెట్లబుర్జ్‌లోని పోలీసు గ్రౌండులో బతుకమ్మ ఉత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. హైదరాబాదు సిటీ పోలీసుకు సంబంధించిన మహిళా ఉద్యోగులు హోంగార్డు స్థాయి నుంచి డిసిపి వరకు మహిళా అధికారులు, సిబ్బంది దాదాపు 800 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులు వివిధ రకరకాల పూలతో పేర్చిన బతుకమ్మలను ఒక్క దగ్గరికి చేర్చి బతుకమ్మ పాటలను పాడుతూ, ఆడుతూ సాంప్రదాయాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో హైదరాబాదు సిటీ పోలీసు కమిషనర్ సివి ఆనంద్, ఆయన సతీమణి లలితా ఆనంద్ లు ముఖ్య అథితిగా హాజరయ్యారు. ఉద్యోగులందరికి బతుకమ్మ, దసరా నవరాత్రి శుభాకాంక్షలు తెలిపినారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ బతుకమ్మ, దసరా నవరాత్రులకు హైదరాబాదు నగరంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రక్షిత కృష్ణ మూర్తి ఐపిఎస్ డిసిపి సిఎఆర్ హెడ్ క్వార్టర్స్, స్నేహ మెహర ఐపీఎస్ డీసీపీ సౌత్ జోన్, ధారా కవిత డిసిపి సైబర్ క్రైమ్ అండ్ ఉమెన్స్ సేఫ్టీ తదితరులు పాల్గొన్నారు.

# దేశం గర్వించేలా ఉపాధ్యాయులను తీర్చిదిద్దాలి

### ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



**సంగారెడ్డి, అక్టోబర్ 5 (నిఘా న్యూస్):** భారత దేశ దశ దిశను మార్చే శక్తి ఉపాధ్యాయులకే మాత్రమే ఉట్టుందని విద్యార్థిని విద్యార్థులను దేశ ఖ్యాతిని పెంచెలా తీర్చిదిద్దాలని స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. శనివారం పోతిరెడ్డి పల్లి చౌరస్తా పి ఎస్ ఆర్ గార్డెన్ లో అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా 150 మంది ఉపాధ్యాయులను ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడాతూ నియోజకవర్గ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ, అధ్యాపక పురస్కారాలు అందుకుట్టున్నా వారందరినకి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల సమయంలో నా ఆరోగ్యం సరిగా లేక పోయిన నిండు మనసుతో నన్ను ఆశీర్వదించన ప్రతి ఉపాద్యాయుడికి రుణపడి ఉంటానని తెలిపారు. అందరి తమ శక్తి మేరకు పని చేసి గెలిపించారని పేర్కొన్నారు. ప్రతి ఉపాధ్యయునికి శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నానని తెలిపారు. ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం రోజున ఉపాధ్యాయులను సత్కరించుకోవడం సంతోషకర విషయమని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులను క్రమ శిక్షణ తో పాటు దేశం గర్వించే విధంగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. అన్ని రంగాల్లో రాణించేలా విద్యార్థులను తయారు చేయలని తెలిపారు. రాజకీయ నాయకులను మెచ్చుకునే వాళ్ళు ఉన్నారు, విమర్శిం చే వాళ్ళు ఉన్నారని పేర్కొన్నారు. వృత్తిలో ఉపాధ్యాయుల సమస్యలూ వారి హక్కుల సాధన కోసం న్యాయ పరమైన కోరికలు తీర్చుటకు చట్టపరంగా కృషి చేస్తానని తెలిపారు.వారికి రావాల్సిన హక్కులను సాధించే వరకు ఉపాధ్యాయుల వెంట ఉండి పోరాటం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి అర్ ఎస్ పార్టీ నాయకులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ మా ఇంటిని కబ్జా చేశాడు

### ప్రెస్ క్లబ్ లో బాధితుల ఆవేదన




**తిరుపతి, అక్టోబర్ 5 (నిఘా న్యూస్):** తిరుచానూరు యోగి మల్లవరం డోర్ నెంబర్ 9/72, తమ రేకుల ఇంటిలో బాడుగకు కాపురమున్న వారిని 2013లో బయటకు గెంటేసి కానిస్టేబుల్ సాంబయ్య ఆ ఇంటిని కబ్జా చేసి ఇప్పటికీ కాపురం ఉంటూ తమను 11 సంవత్సరాలుగా నరకయాతనకు గురిచేస్తున్నాడని బాధితులు కె.విజయ్ కుమార్ ఆయన కుమారుడితో కలిసి ఆవేదన వ్యక్తం చేశారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో శనివారం మీడియా ముందు వీరు మాట్లాడుతూ 1983లో అశ్వద్ధామ, మనోహర్ నాయుడు వేసిన లేఔట్ కు సంబంధించిన సర్వే నెంబర్ 260 కు చెందిన 50 కంకణాల ప్లాటును చేతులు మారి చివరిగా లలిత కుమారి నుండి 2012లో విక్రయ పత్రం ద్వారా కొనుగోలు చేశామని. తరువాత 2021లో శుద్ధ విక్రయం ద్వారా రిజిస్ట్రేషన్ చేస్తుకున్నామన్నారు. తమను ఇబ్బంది పెట్టే కానిస్టేబుల్ సాంబయ్య 1982 కు సంబంధించిన.. ఐదు రూపాయల స్టాంప్ పేపర్లను స్టాంప్ వెండర్ సిద్ధారెడ్డి దగ్గర కొనుగోలుచేసి రిజిస్టర్ చేయని డాక్యుమెంట్ ను సృష్టించాడని.. గత విషయాలను తెలియజేశారు. అలాగే 2004 నుండి 2012 వరకు తమకు సంబంధించిన కరెంటు మీటర్లను తొలగించి. కానిస్టేబుల్ సాంబయ్య పేరు మీద కొత్త మీటర్లను ఏర్పాటు చేసుకున్నాడని ఆగ్రహంవ్యక్తం చేశారు.ఈ దురాక్రమణ పై ప్రతి సంవత్సరం జిల్లా ఎస్పీ లకు ఫిర్యాదు చేస్తున్నామన్నారు.జగనన్నకు చెప్పుకొందాం కు అలాగే రాష్ట్రస్థాయిలోని పోలీసు యంత్రాంగానికి కంప్లైంట్ పంపించామన్నారు. అయినా ఇప్పటివరకు న్యాయం జరగలేదన్నారు.కానిస్టేబుల్ సాంబయ్య గతంలో తిరుచానూరు పోలీస్ స్టేషన్ లో పనిచేసేవాడని.. నేడు తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐగా చేస్తున్నారని వివరించారు.

# సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



**మేడ్చల్, అక్టోబర్ 5 (నిఘా న్యూస్):** గత పది ఏళ్లలో మేడ్చల్ నియోజకవర్గంలో రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేశానని మేడ్చల్ ఎమ్మెల్యే మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలో ఏడు కోట్ల 60 లక్షలతో చేపట్టే అభివృద్ధి పనులను మేడ్చల్ మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూ గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో రోడ్డు డ్రైనేజీల నిర్మాణం కోసం ఏడు కోట్ల 60 లక్షల రూపాయలతో చేపట్టే అభివృద్ధి పనులకు శంకుస్థాపన ను చేపట్టడం జరిగిందని తెలిపారు. మూడు కార్పొరేషన్లు ఏడు మున్సిపాలిటీల పరిధిలో రాజకీయాల కతీతంగా అన్ని వార్డులను అందంగా తీర్చేదిద్దానని తెలిపారు, వాడ వాడకు సీసీ రోడ్డును ఏర్పాటు చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని పేర్కొన్నారు. మేడ్చల్ నియోజకవర్గం లో రోడ్డు లేని గ్రామము లేదని. మేడ్చల్ లో జరిగిన అంత అభివృద్ధి రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో జరగలేదని ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలని ఎన్నికలు అయిపోయాక అందరూ తనకు సమానమేనని పేర్కొన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ దేశంలోనే మేడ్చల్ మల్కాజిగిరి నియోజకవర్గం పెద్ద నియోజకవర్గం అని, ఈ నియోజకవర్గంలో ఎంత అభివృద్ధి చేసినా ఇంకా తక్కువనే ఉంటుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో పాటు సి ఎస్ ఆర్ నిధులతో ప్రజల మౌలిక వసతులు కల్పనలో కలిసికట్టుగా పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుండ్ల పోచంపల్లి మున్సిపల్ చైర్పర్సన్ మద్దుల లక్ష్మి శ్రీనివాస్ రెడ్డి, కమిషనర్ స్వామి నాయక్, కౌన్సిలర్లు సాయి పేట శ్రీనివాస్, అమరం హేమంత్ రెడ్డి, బాలరాజు సుధాకర్ అమరం సరస్వతి మోహన్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వీణ సురేందర్ గౌడ్ బిజెపి జిల్లా అధ్యక్షుడు విక్రం రెడ్డి, నాయకులు మోహన్ రెడ్డి ఆ మాజీ సర్పంచ్ మద్దుల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి మాతగా భద్రకాళి అమ్మవారు



**వరంగల్, అక్టోబర్ 5 (నిఘా న్యూస్):** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో శనివారం రోజున దేవిశరన్నవరాత్రులు మూడవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం నిత్యాహ్నికం నిర్వర్తించిన అనంతరం దేవాలయ అర్చకులు అమ్మవారిని గాయత్రిమాతగా అలంకరించారు. సాధనలో మూడవ మెట్టు మంత్రదీక్ష తీసుకోవడం. సాధకుని జాతకాన్ని పరిశీలించి ఏ మంత్రం సాధకుడికి బాగా ఉపకరిస్తుందో నాలుగైదు చక్రాలు వేసి మంత్ర దీక్ష ఇవ్వడం జరుగుతుంది. నగాయత్ర్యా పరం మంత్రం నమాతుః పరదైవతం అని శాస్త్ర వచనం. సమస్త మంత్రముల స్వరూపమే గాయత్రి. గాయత్రి అమ్మవారిగా సేవింపబడుతున్న జగన్మాత దర్శనం వల్ల మంత్ర సిద్ధి కలుగుతుంది. అనగా మనం చేసే జపం, మనం చదివే చదువు ఒంటబట్టి ఉత్తీర్ణులవడానికి ఉపకరిస్తుంది. శనివారం అమ్మవారికి ఉదయం చంద్రఘంటా క్రమంలో పూజలు నిర్వర్తించడం జరిగింది. అనంతరం అర్చకులు సింహవాహన సేవ జరిపారు. సాయంకాలం మహిషమర్ధిని దుర్గా క్రమంలో ఆరాధించి గజవాహన సేవ జరిపారు. రాక్షసులతో యుద్ధం చేస్తున్న సందర్భంలో దిక్కులు పిక్కటిల్లెలా జగన్మాత చేసిన ఘంటానాదానికి అసురీ శక్తుల తలలు పగిలి పోయేవి. ఆ ఘంట కదలికలు అర్ధ చంద్రాకారంలో ఉండటం వల్ల ఈమెకు చంద్ర ఘంటా అని పేరు వచ్చింది. చంద్ర ఘంటా క్రమంలోని అమ్మవారిని సేవించడం వలన సాధకుడిని పట్టిపీడిస్తున్న అసురీ శక్తులు దూరమైపోతాయి. మహిషమర్ధిని క్రమంలో ఆరాధిపబడిన అమ్మవారు సాధకుడిలోని దుర్మదములను అణచివేసి జాడ్యాన్ని తొలగించి సాధన సక్రమంగా కొనసాగేలా చేస్తుందని ఆలయ ప్రధానార్చకులు శేషు తెలిపారు. ఉత్సవానికి హైదరాబాద్ శేరిలింగంపల్లి వాస్తవ్యులు తౌటమ్ భాస్కర్–శిరీష, విశ్వతేజ, నక్షత్ర తదితరులు ఉభయ దాతలు వ్యవహరించారు. పూజానంతరం ఉభయ దాతలకు ఆలయ ఈ.ఓ శేషుభారతి శేష వస్త్రములు బహుకరించి ప్రసాదములు అందజేశారు. అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులలో గిరిజా శంకర్,– అన్నపూర్ణ దంపతులు, సి ఐ ఎస్ ఎఫ్ డిఐజి అపరాజిత తదితరులు వున్నారు. పూజనంతరం ప్రముఖులకు అమ్మవారి శేష వస్త్రములు బహుకరించి ప్రసాదములు ఈవో కె శేషు భారతి అందజేశారు. సాయంకాలం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా హరికథ, భక్తి సంగీతం, కర్నాటక సంగీతం, కూచిపూడి నృత్యాలు భక్తులను ఎంత గానో అలరించాయి.

## అలిపిరి పాదచారులకు అన్నప్రసాదాలు

### భక్తి పాటలతో పరవశింపజేసిన భజన బృందం

### అభయ హస్త గోవింద సేవా మండలి






తిరుపతి, అక్టోబర్ 5 (నిఘా న్యూస్): తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా అలిపిరి పాదాల మండపం నుంచి తిరుమలకు వెళ్లే పాదచారులకు అన్న ప్రసాదాలను అభయ హస్త గోవింద సేవ మండలి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పేరూరు రెడ్డమ్మ భజన బృందం వారు గురువు దీన దయాల్ ఆధ్వర్యంలో కోలాట భజనలతో భక్తి పాటలతో భక్తులను భక్తి పరవశంతో మంత్రముగ్ధులను చేసారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆనంద్ యాదవ్ టిడిపి రాష్ట్ర మహిళా నాయకురాలు వెంకట పుష్పావతి, అలాగే పలువురు పెద్దలు ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ప్రసాదాలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమం నిర్వాహకులు అభయ హస్త గోవింద సేవ మండలి వ్యవస్థాపక అధ్యక్షులు చంద్రమౌళి, పతాంజలి యోగ గురువు ప్రభాకర్ గురువు,సమాజ సేవకులు కృష్ణారెడ్డి,టిడిపి బీసీ నాయకులు సేవా మండలి సభ్యులు జగన్నాథం అలాగే తన మిత్రబృందం కొండా రామారావు, పాకాల కృష్ణమూర్తి, వీరి కుటుంబ సభ్యులు రోహిత్ బాబు,యువరాజు హొటల్ పి ఎస్ 4 చక్రపాణి, త్యాగ చంద్రశేఖర్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## హిందూ వాహిని దాడికి ఖండన


### విశ్రాంత అదనపు డీజీపీ డా.బాబురావు



**హైదరాబాద్, అక్టోబర్ 5 (నిఘా న్యూస్):** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలోని ఎడ్యుకేషన్ చారిటబుల్ క్రిస్టియన్ సెంటర్ పై దాడిని ఖండిస్తున్నామని విశ్రాంత అదనపు డీజీపీ డా.బాబురావు తెలిపారు. ఈ మేరకు శనివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సెంటర్ నిర్వాహకుడు ప్రభాకర్ రావుతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ గత నెల 28న సెంటర్లో కెరియర్ గైడెన్స్ పై విద్యార్థులకు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తుండగా హిందూ వాహిని సంస్థకు చెందిన 20 మంది వ్యక్తులు వచ్చి ఆకస్మికంగా దాడులు చేశారని వారు ఆరోపించారు. ఈ దాడుల్లో ఒక ప్రొఫెసర్, టీచరుతో పాటు విద్యార్థులందరికీ గాయాలయ్యాయని చెప్పారు. ఈ ఘటనపై స్థానిక పీఎస్లో ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని పేర్కొన్నారు. వారం రోజులు గడుస్తున్న ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయలేదని ఆరోపించారు. బాధితులకు న్యాయం చేయని ఏసీపీ, సీఐలను వెంటనే బదిలీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిషప్ విరాజ్, రవికుమార్, సుధీర్ కుమార్, అరుణ్ జ్యోతి పాల్గొన్నారు.

## గ్రామాల అభివృదిలో భాగస్వాములు కావాలి

### జిల్లా పంచాయితీ అధికారి స్వరూపారాణి



**బచ్చన్నపేట, అక్టోబర్ 5 (నిఘా న్యూస్):** గ్రామాల అభివృద్ధిలో పంచాయితి కార్యదర్శులతో పాటు సబ్బంది బాగస్వాములు కావాలని జనగామ జిల్లా పంచాయితీ అధికారి నాగపురి స్వరూపారాణిసూచించారు. బచ్చన్నపేట ఎంపీడీవో కార్యాలయంలో నాలుగు రోజులుగా గ్రామ మంచినీటి సహకులకు ఇచ్చిన శిక్షణ శనివారం ముగిసింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మల్లికార్జున్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో పనిచేస్తున్నమల్టీపర్పస్ వర్కర్లు చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. తెల్లవారింది మొదలు రాత్రి వరకు ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం జరుగుతుందన్నారు. పరిసరాలను, వీదులను, డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తున్నారని అన్నారు. అదే విధంగా మంచినీటి సహయకులు మిషన్భగీరథ ద్వార నీటిని ట్యాంకుల్లో నింపి ప్రజలకు ప్రతీ రోజు అందిస్తున్నారని అన్నారు. వారంతా గ్రామంలో పైపులైన్ లీకేజీలు వెంట వెంట అరికట్టాలన్నారు. సింగిల్ఫేజ్, త్రీఫేజ్ మోటర్లను మరమ్మత్తు చేయడంలోముందుండాలన్నారు.ట్యాంకుల్లోక్లోరినేషన్ చేయించు కోవాలన్నారు. పరిశుభ్రమైన నీటిని ప్రజలకు అందించడంలో మంచినీటి సహయకులు చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. ప్రజలకు మంచినీటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం శిక్షణ పొందిన సహయకులకు సర్టిఫికెట్లుఇచ్చి ఆమె అభినందించారు. కార్యక్రమంలో మిషన్భగీరథ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, మంచి నీటి సహాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అంటేనే పేదల రైతన్నల ప్రభుత్వం

- గడ్డిఅన్నారం పండ్ల మార్కెట్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం మహోత్సవంలో మంత్రి సీతక్క



**అబ్దుల్లాపూర్ మెట్, అక్టోబర్ 5 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల, రైతన్నల ప్రభుత్వమని మంత్రి సీతక్క అన్నారు. గడ్డి అన్నారం పండ్ల మార్కెట్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పంచాయతీరాజ్ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మానకొండూరు ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ హాజరు కాగా వారి సమక్షంలో మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ సిహెచ్. భాస్కరాచారి కమిటీ డైరెక్టర్లతో కలిసి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే రైతన్నల ప్రభుత్వమని సామాజిక న్యాయం చేస్తుందని పేదలకు కూడు గుడ్డ విద్య ఉపాధి అవకాశాలు కల్పించే పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం కోసం , భవిష్యత్తు తరాల కోసం అద్భుతమైనటువంటి పథకాలు తీసుకొచ్చి అమలు చేస్తుందని అన్నారు. ఈరోజు వ్యవసాయ మార్కెట్లో పండగ వాతావరణంలో ఉత్సాహంగా నూతన పాలకవర్గం అందరూ ప్రమాణ స్వీకారం చేయడం చాలా సంతోషంగా ఉందని ఇదే ఉత్సాహంతో రైతన్నలను ఆదుకోవడానికి కృషి చేయాలని అన్నారు. యువ నాయకుడు నూతన చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి , వైస్ చైర్మన్ మరియు పాలకవర్గం సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోరే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని రైతులు ఎవరు అధైర్య పడవద్దు అని మనకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. రైతు ఏజెంట్లు ధైర్యంగా ఉండాలని ఈ మార్కెట్లో నేను అవినీతి రహిత పాలన చేస్తానని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు స్థానిక ఎమ్మెల్యే సహకారంతో కోహెడలో మార్కెట్ నిర్మాణానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ లు ఎగ్గే మల్లేష్ , బుగ్గారపు దయానంద్ , రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి , ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి , పెద్దఅంబర్పేట్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ పండుగల జైయ శ్రీ రాజు మాజీ ఎంపీపీ బుర్ర రఖ మహేందర్ గౌడ్ మాజీ జెడ్పిటిసి బింగి దేవదాసు గౌడ్ కౌన్సిలర్ లు , వివిధ గ్రామాల మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ అభివృద్ధికి 205 కోట్లు

### మరోసారి నిధులు కేటాయించండని విజ్ఞప్తి



**ఉప్పల్, అక్టోబర్ 5 (నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధికి మరోసారి నిధులను కేటాయించాలని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి కోరారు. పరమేశ్వర్ రెడ్డి శనివారం రేవంత్ రెడ్డి కలిసి పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని వినతి పత్రం అందజేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉప్పల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే వివిధ అభివృద్ధి పనులకు రూ.205 కోట్ల నిధులను సీఎం రేవంత్ రెడ్డి మంజూరు చేయించారని గుర్తు చేశారు. మరొకసారి చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు పెద్ద మొత్తంలో నిధులను కేటాయించాలని కోరారు.

# దయనీయంగా రాజన్న కోడెలు

- సరైన ఆహారం వైద్యం కరువు
- రోజుకు రెండు మూడు కోడెలు మృతి
- ఒట్టి మాటగా మిగిలిన కోడెల దత్తత
- పట్టణ బిజెపి అధ్యక్షులు రేగుల సంతోష్ బాబు





**వేములవాడ, అక్టోబర్ 5 (నిఘా న్యూస్):** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వ స్వామి దేవాలయంలో స్వామివారికి అత్యంత ప్రీతి పాత్రమైన మొక్కు, కోడె మొక్కు చెల్లించడం. అయితే ఎంతోమంది భక్తులు స్వామి వారికి నిజ కోడెలను సమర్పిస్తూ ఉంటారు. ఈ క్రమంలో రాజన్న ఆలయ గోశాలలో వందలాదిగా కోడలు నిలువ ఉండడంతో, కోడెలు అస్వస్థతకు గురై మరణిస్తుండడం అధికారులు సరియైన చర్యలు తీసుకోవడం లేదంటూ బిజెపి నాయకులు శనివారం రాజన్న ఆలయ గోశాల ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ బిజెపి అధ్యక్షుడు రేగుల సంతోష్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వం కోడెల రక్షణకు ఎన్నో చర్యలు తీసుకుంటుందని ప్రగల్బాలు పలుకుతూ లక్షలాది రూపాయలను ఖర్చు చేస్తూ ఆర్భాటాలు చేస్తుంది తప్ప కోడెల సంరక్షణకు సరైన చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. రైతులకు ఉచితంగా కోడెలను అందిస్తున్నామని టెంట్లు వేసి ఫోటోలు దిగుతూ ఫోజులు కొడుతున్నారు తప్ప మరణిస్తున్న కోడెల విషయంలో నోరు మెదపడం లేదని దీనికి సరైన సమాధానం చెప్పాలని సంతోష బాబు అన్నారు. కోడెల సంరక్షణ కోసం వెటర్నరీ డాక్టర్ అందుబాటులో ఉంటాడని అస్వస్థతకు గురైన కోడెలను పరిశీలించి వైద్యం చేస్తారని చెబుతున్నారని కానీ రోజుకు రెండు మూడు కోడెలు మరణిస్తుండడంతో ఎవరికి తెలియకుండా మూలవాగులో ఖననం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా కోడెల సంరక్షణకు ఆలయ ఈవోతో పాటు సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేషనల్ ఫ్లోర్ కర్లింగ్ పోటీల్లో...

# తెలంగాణకు రజత, కాంస్య పథకాలు

### కర్లింగ్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్యక్షుడు డా.రొయ్యూరు సురేష్



**హైదరాబాద్, అక్టోబర్ 5 (నిఘా న్యూస్):** ఈనెల 3 నుంచి 5 వరకు రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియం (పుదుచ్చేరి)లో జరిగిన 3వ నేషనల్ ఫ్లోర్ కర్లింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో తెలంగాణ నుండి మిక్స్ డ్ డబల్స్ లో పాల్గొన్న లయన్ వి.వసంత మాధురి, టి.అనుదీప్ రెడ్డి కాంస్య పథకాలు కైవసం చేసుకున్నారని కర్లింగ్ అసోసియేషన్ అఫ్ తెలంగాణ అధ్యక్షుడు డా.రొయ్యూరు సురేష్, ప్రధాన కార్యదర్శి వి.వసంత మాధురి శనివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. సీనియర్ ఉమెన్స్ టీంలో పాల్గొన్న లయన్ వి.వసంత మాధురి, ఎం.నాగ అక్షయ, ఎం.లక్ష్మీ చైతన్య, మేజర్ పద్మజ రజత పథకాలు కైవసం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పుదుచ్చేరి సీఎం ఎన్.రంగసామి, డా.రష్మీ సలూజా రెలిగేర్ ఎంటర్ప్రైజెస్ ఎగ్జిక్యూటివ్ ఛైర్‌పర్సన్ ఆటగాళ్ళను సత్కరించి ప్రోత్సహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ హర్షద్, కర్లింగ్ ఫెడరేషన్ అఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ డ్యానిష్, టెక్నికల్ డైరెక్టర్ పిఎన్.రాజు పాల్గొన్నారు. ఈ పోటీల్లో తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, జమ్ము కాశ్మీర్, కర్ణాటక, తమిళనాడు, అరుణాచల్ ప్రదేశ్, ఉత్తరప్రదేశ్, హర్యానా, పంజాబ్ మొత్తం 18 రాష్ట్రల నుండి 500 లకు పైగా క్రీడాకారులు పాల్గొన్నట్లు తెలిపారు.

## జర్నలిస్టులపై కేసులు తగదన్న సుప్రీం

### టిజెయు జిల్లా అధ్యక్షులు షానూర్ హర్షం




**వలిగొండ, అక్టోబర్ 5(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి కేంద్రంలో స్థానిక రహదారి బంగ్లా లొ తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు పెట్టడం ప్రభుత్వం మానుకోవాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తులు తీర్పు ఇచ్చిన సందర్భంగా వారికి తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ తరుపున ధన్యవాదాలు తెలిపారు. అభిషేక్ ఉపాధ్యాయ్ అనే జర్నలిస్టుపై యూ పి పోలీసులు నమోదు చేసిన కేసును పరిశీలిస్తూ సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేశారు. జర్నలిస్ట్ అనే వ్యక్తికి విమర్శించడం ప్రశ్నిచడం వారి డ్యూటీ అని అలా విమర్శించినంత మాత్రాన కేసులు పెట్టడం తప్పు అని వారి అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పాలి గాని కేసులు పెట్టడం కరెక్ట్ కాదు అని చెప్పి ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడుతున్న జర్నలిజానికి అండగా నిలిచిన దేశంలోనే అత్యున్నత న్యాయస్థాన న్యాయమూర్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొహమ్మద్. ఖాజా ఫసిఒద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ రషీద్, కార్యవర్గ సభ్యులు గట్టికొప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


# అభిమాని కోరిక తీర్చిన చంద్రబాబు

### వైద్య ఖర్చులకు ఐదు లక్షల ప్రభుత్వ సహాయం

**రేణిగుంట, అక్టోబర్ 5 (నిఘా న్యూస్):** శనివారం ఉదయం తిరుమల తిరుపతి రెండు రోజుల పర్యటన ముగించుకుని తిరుగు ప్రయాణంలో రేణిగుంట విమానాశ్రయం నందు తనను ప్రాణంగా అభిమానించే అభిమానిని కలిసి అతని చిరకాల ఆకాంక్షను నెరవేరుస్తూ తానున్నానని భరోసా కల్పిస్తూ అతని ఆరోగ్యం మెరుగుదలకు ఐదు లక్షల రూపాయల తక్షణ ఆర్థిక సాయం ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అందచేసి మరో మారు మానవత్వం చాటుకున్నారు. తమ నాయకుడితో ఫోటో దిగాలని ఎప్పటి నుండో అనుకుంటున్న ఓ అభిమాని కోరికను తీర్చారు చంద్రబాబు నాయుడు. అంతేకాదు తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న అభిమాని వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం అందించారు. వివరాల్లోకి వెళితే రేణిగుంట కు చెందిన పసుపులేటి సురేంద్రబాబు(30) మానసిక దివ్యాంగుడిగా జన్మించారు. దీనికి తోడు ఇటీవల లివర్ కేన్సర్ తోడైంది. సురేంద్ర బాబుకు చంద్రబాబు అంటే చిన్నతనం నుండే అంతు లేని అభిమానం, అమితమైన ప్రేమ. తాను ఎంతో ఇష్టపడే నాయకుడైన చంద్రబాబుతో చనిపోయేలోపు ఒక్క ఫోటోనైనా దిగాలన్నది సురేంద్ర బాబు వాంఛ. ఈ విషయం చంద్రబాబుకు తెలిసింది. బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించి వస్తున్న సమయంలో ఎయిర్ పోర్టుకు పిలిపించుకుని సురేంద్ర బాబుతో ప్రత్యేకంగా మాట్లాడి ఫోటో దిగారు. క్యాన్సర్ తో బాధపడుతున్నందున వైద్య ఖర్చులకు రూ.5 లక్షలను ప్రభుత్వం తరపున సాయం అందించారు. భయపడొద్దని, అన్ని విధాలా అండగా ఉంటానని సురేంద్రబాబుకు సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు. తన అభిమాన నేత ఆప్యాయతతో పలకరించడంతో సురేంద్రబాబు ఎంతో సంతోషించాడు. సిఎం వెంట తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యే శ్రీకాళహస్తి బొజ్జల సుధీర్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# హైడ్రా నెక్ట్స్ టార్గెట్ జలవిహార్..!



**హైదరాబాద్, అక్టోబర్ 5 (నిఘా న్యూస్):** చెరువులపై అక్రమ నిర్మాణాల కూల్చివేతే లక్ష్యంగా హైడ్రా దూసుకెళ్తోంది. చెరువులు, నాళాలపై నిర్మించిన అక్రమ నిర్మాణాలను కూల్చివేసే పనిలో వేగం పెంచింది హైడ్రా ఇప్పటికే అనేక అక్రమ నిర్మాణాలు నేలకూలాయి. ప్రస్తుతం కొద్ది రోజులు నిర్మాణాల కూల్చివేతకు గ్యాప్ తీసుకున్న హైడ్రా మళ్లీ విజృంభించేందుకు సిద్ధమైంది. హైడ్రా నెక్ట్స్ ఫోకస్ హుస్సేన్ సాగర్‌లో నిర్మించిన అక్రమ నిర్మాణాలే అని తెలుస్తుంది. ఎఫ్‌టీఎల్‌లో నిర్మించిన థ్రిల్ సిటీ, జలవిహార్ పై హైడ్రాకు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. జలవిహార్‌ను కూల్చి వేయాలంటూ హైడ్రాకు సీపీఐ జాతీయ నేత, మాజీ ఎంపీ అజీజ్ పాషా కొద్ది రోజుల క్రితం ఫిర్యాదు చేశారు. దీంతో అధికారులు జలవిహార్ లో నిర్మించిన అక్రమ నిర్మాణాలపై డేటా సేకరిస్తున్నారు. హుస్సేన్‌సాగర్‌ను కబ్జా చేసి శాశ్వత నిర్మాణాలు చేపట్టిన జలవిహార్ పై చర్యలు తీసుకోవాలంటు డిమాండ్‌లు భారీగా వినిపిస్తున్నాయి. జలవిహార్ ఆక్రమణకు సంబంధించిన పూర్తి వివరాలను హైడ్రా కమిషనర్‌కు సీపీఐ నేతలు అందజేశారు. హుస్సేన్ సాగర్ ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్ పరిధిలో 12.5 ఎకరాల్లో జలవిహార్ ఏర్పాటు అయ్యింది. హుస్సేన్ సాగర్ ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధి జలవిహార్ నిర్మాణాన్ని వ్యతిరికిస్తూ ఫోరమ్ ఫర్ బెటర్ హైదరాబాద్ కోర్టును ఆశ్రయించింది. 2007లో జలవిహార్ ప్రారంభమైంది. జలవిహార్‌కు అప్పటి ప్రభుత్వం 30 ఏళ్ళు లీజ్‌కు అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. జలవిహార్‌లో వాటర్ పార్క్, ఫంక్షన్ హాల్స్ ఉన్నాయి. సందర్శకుల ద్వారా వచ్చే డబ్బులు, ఫంక్షన్ హాల్స్ ద్వారా కోట్ల రూపాయలను జలవిహార్ అర్జిస్తోంది. జలవిహార్ వ్యర్థాలు అన్ని హుస్సేన్ సాగర్‌లోకే వెళతాయి. ఈ క్రమంలో జలవిహార్‌కు సంబంధించి ఫిర్యాదుల వెల్లువెత్తిన నేపథ్యంగా హైడ్రా నెక్ట్స్ టార్గెట్‌గా జలవిహార్ అని తెలుస్తోంది.



# 20 గిన్నిస్ రికార్డులను నెలకొల్పిన గీతం విద్యార్థిని

పటాన్‌చెరు, అక్టోబర్ 5 (నిఘా న్యూస్): గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ బీటెక్ పూర్వ విద్యార్థిని (2016-20) శివాలి జోహ్రి శ్రీవాస్తవ, ఆమె తల్లి కవిత జోహ్రి శ్రీవాస్తవ, తండ్రి అనిల్ శ్రీవాస్తవలు మరో మూడు (18,19,20వ) గిన్నిస్ ప్రపంచ రికార్డు సాధించి చరిత్ర సృష్టించారు. 3,400 ఒరిగామి నెమళ్లు, 4,400 ఒరిగామి చొక్కాలు, 3,200 ఒరిగామి పందుల బొమ్మలను ఒకేచోట ఉంచిన ఈ కుటుంబం అతి పెద్ద ప్రదర్శనగా రికార్డు నెలకొల్పినట్టు శనివారం వెల్లడించారు. ఇంతకు మునుపు శివాలి కుటుంబం చేతితో తయారు చేసిన కాగితపు బొమ్మలు, క్విల్డ్ పువ్వులు, ఒరిగామి వేల్స్, పెంగ్విన్ లు, సిట్రస్ పండ్లు, మాపుల్ ఆకులు, కుక్కలు, రాక్షస బల్లులు మరికొన్నింటితో సహా వివిధ ప్రదర్శనలతో 17గిన్నిస్ ప్రపంచ రికార్డులను పొందింది. ఇవేకాక, 15 అసిస్ట్ వరల్డ్ రికార్డ్స్, పది యూనిక్ వరల్డ్ రికార్డులను శివాలి కుటుంబం కలిగి ఉందని వివరించారు. మొత్తం 20గిన్నిస్ రికార్డులను సాధించిన శివాలి, ఆమె తల్లిదండ్రులను గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్.శాస్త్రి, అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్.సీతారామయ్య, గణిత విభాగం అధ్యాపకుడు డాక్టర్ మల్లికార్జున్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పోలీసు గ్రౌండులో బతుకమ్మ వేడుకలు

### ముఖ్య అతిథిగా హాజరైన సిపి. సివి.ఆనంద్ దంపతులు



**హైదరాబాద్, అక్టోబర్ 5 (నిఘా న్యూస్):** హైదరాబాద్ సిటీ పోలీస్ ఆధ్వర్యంలో సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ పెట్లబుర్జ్‌లోని పోలీసు గ్రౌండులో బతుకమ్మ ఉత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. హైదరాబాదు సిటీ పోలీసుకు సంబంధించిన మహిళా ఉద్యోగులు హెూం గార్డు స్థాయి నుంచి డిసిపి వరకు మహిళా అధికారులు, సిబ్బంది దాదాపు 800మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులు వివిధ రకరకాల పూలతో పేర్చిన బతుకమ్మలను ఒక్క దగ్గరికి చేర్చి బతుకమ్మ పాటలను పాడుతూ, ఆడుతూ సాంప్రదాయాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో హైదరాబాదు సిటీ పోలీసు కమిషనర్ సివి ఆనంద్, ఆయన సతీమణి లలితా ఆనంద్‌లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉద్యోగులందరికి బతుకమ్మ, దసరా నవరాత్రి శుభాకాంక్షలు తెలిపినారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ బతుకమ్మ, దసరా నవరాత్రులకు హైదరాబాదు నగరంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రక్షిత కృష్ణ మూర్తి ఐపిఎస్ డిసిపి సిఎఆర్ హెడ్ క్వార్టర్స్, స్నేహ మెహర ఐపీఎస్ డీసీపీ సౌత్ జోన్, ధారా కవిత డిసిపి సైబర్ క్రైమ్ అండ్ ఉమెన్స్ సేఫ్టీ తదితరులు పాల్గొన్నారు.

# లక్షల్లో లంచాలు.. యధేచ్ఛగా ఉల్లంఘనలు

### అక్రమార్కుల సేవలో మల్కాజ్గిరి టౌన్ ప్లానింగ్

**మల్కాజిగిరి, అక్టోబర్ 5 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి జీహెచ్ఎంసి పరిధిలో అక్రమ నిర్మాణాలకు అడ్డు అదుపు లేదు. సర్కిల్ పరిధిలో ఎక్కడ చూసినా టౌన్ ప్లానింగ్ నిబంధనలు ఉల్లంగిస్తూ చేస్తున్న నిర్మాణాలే కనిపిస్తాయి. తీసుకున్న అనుమతులకు చేస్తున్న నిర్మాణాలకు సంబంధమే ఉండదు. జీహెచ్ఎంసీ నుండి పొందేది రెసిడెన్షియల్ పర్మిషన్ కట్టేది మాత్రం కమర్షిల్ భవనాలు. రోడ్డు వైడింగ్ లు, సెట్ బ్యాక్స్, డీవియేషన్స్ మాస్టర్ ప్లాన్ నిబంధలు పాటించకుండా జరిగుతున్న నిర్మాణాలే ఎక్కువగా దర్శనమిస్తాయి. పెరుగుతున్న జనాబా విస్తరిస్తున్న కాలనీలు, వ్యాపార సముదాయాలు. అందుకు అనుగుణంగా ప్రభుత్వాలు టౌన్ ప్లాన్ చట్టాలను చేశాయి. వాటిని ఉల్లంఘిస్తూ జరుగుతున్న నిర్మాణాలతో భవిష్యత్తులో అవస్థలు తప్పవని నిపుణుపులు హెచ్చరిస్తున్నా పట్టింపు లేదు. మల్కాజిగిరి సర్కిల్ గౌతమ్ నగర్ డివిజన్, ఈస్ట్ ఆనంద్ బాగ్, వినాయక్ నగర్, మౌలాలి నెరేడ్ మెట్ డివిజన్ల పరిధిలో జరుగుతున్న నిబంధనకు విరుద్ధంగా జరిగే అక్రమ నిర్మాణాల వెనుక రాజకీయ, ప్రజా నాయకుల పాత్ర పెద్దది. ఇక్కడ చేపట్టే నిర్మాణ స్థాయిని బట్టి భవన యజమాని, బిల్డర్లు ఏరియా లీడర్లను కలిసి తగిన ముడుపులు చెల్లిస్తారు. వారు వారి అనుచర వర్గం అంతా తామై అక్రమ నిర్మాణ దారులకు అండగా ఉండి నడిపిస్తరు అనేది స్థానిక ప్రజల అభిప్రాయాలు. ప్రజా నాయకులు, రాజకీయ దళారులే అక్రమ కట్టడాలను ప్రోత్స హిస్తారని ఇక్కడి జనాల నుండి బలమైన అభిప్రాయం. అభివృద్ధి వైపు నడిపించాల్సిన వారు అక్రమ సంపాదన కోసం అంధకారంలోకి నెడుతున్నారని పలు సంఘాలకు చెందిన నాయకులు పాలకులపై మండిపడుతున్నారు. ప్రభుత్వ నుండి జీతాలు పొందుతూ ప్రజలకు సేవలు అభివృద్ధి సక్రమంగా అందే విధంగా చూడవలసిన జీహెచ్ఎంసి అధికారులు దళారులకు, అక్రమార్కులకు అందుబాటులో ఉంటూ సేవల్లో తరిస్తున్నారు. మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో విచ్చలవిడిగా చట్టాలను ఉల్లంఘిస్తూ సాగుతున్న అక్రమ నిర్మాణాలపై అడిగితే దాటవేత దోరణి ప్రదర్శించటం ఇక్కడి అధికారులకు సిబ్బంది అలవాటుగా మారింది. మల్కాజిగిరి జీహెచ్ ఎంసి సర్కిల్ పరిధిలో జరుగుతున్న బడా బాబులు చేస్తున్న అక్రమ నిర్మాణాలపై ఎక్కడ కూడ అధికారులు పెద్దగా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. మల్కాజిగిరి టౌన్ ప్లాన్ కార్యాలయమే కేంద్రంగా సాగుతున్న సిండికేట్ అక్రమ నిర్మాణాల దందాపై ఉన్నత స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని మల్కాజిగిరి కాలనీల అభివృద్ధి కాంక్షించే వారు డిమాండ్ చేశారు.





Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com